నల్లగొండ
# వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 24, డిసెంబర్ 2023 16 పేజీలు



16లో...

## యాదాద్రిలో వైభవోపేతంగా శ్రీస్వామి ఉత్తర ద్వార దర్శనం

శ్రీస్వామి ఉత్తర ద్వార దర్శించుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## బావుల ఆధారంగా
# వరి సాగు

- అధికారులు చెప్పినా పట్టని రైతులు
- వ్యవసాయ బావుల్లో పూడిక తొలగింపు
- వేల రూపాయలు వెచ్చించి బావుల నిర్మాణం




ప్రభాతవార్త, సూర్యాపేట : యాసంగి వరి సాగు రైతులకు కత్తి మీద సాములా తయారైంది. చెరువులు, బోర్ల, బావుల కింద వరి సాగు ఏసిన రైతులు కింత మేరు ఉపశమనం పొందినప్పటికీ ఎడమ కాలువ కంద రైతుల పరిస్థితి అయోమయంగా తయారైంది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు డెడ్ స్టోరేజికి చేరుకోవడంతో సాగర్ ఎడమ కాలువ నీటి విడుదలపై రైతులు ఆశలువదులుకున్నారు. వేచి చూస్తున్నా కొద్ది సమయం వృధా అవుతుందే తప్ప ఫలితం లేకుండా పోతుందని భావించిన రైతులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారించారు. ముఖ్యంగా ఎడమ కాలువ కింద రైతులు పూడిన బావుల్లో పూడిక తొలగించడంతో పాటు కొఇతత్తగఆ బావులు, బోర్ల నిర్మాణం చేపట్టార. కొత్త బోర్లు, బావుల నిర్మాణం యుద్ద ప్రాతి పదిక పై జరుగుతుంది.

2 లో..

## మధ్యాహ్న భోజన బియ్యాన్ని
## ఆయా పాఠశాలల వద్దనే తూకం వేస్తాం



ఇంచార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

డిండి ఎత్తిపోతల పథకానికి మీరు ఎక్కడ నుంచి తెస్తారో అధికారులు స్పష్టత ఇవ్వాలి

దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

సాదాసీదాగా ముగిసిన జిల్లా సర్వసభ్య సమావేశం

8లో...

# గ్యాస్ పథకాన్ని త్వరలో ప్రారంభిస్తాం

## మంత్రి ఉత్తమ్



- ఫణిగిరి గట్టుపై ఇండ్ల నిర్మాణం పూర్తిచేస్తాం
- అర్హులైన అందరికి పట్టాలిస్తాం
- లిఫ్టుల పనితీరుపై నివేదిక ఇవ్వాలని ఆదేశం

హుజుర్‌నగర్(గరిడేపల్లి) డిసెంబర్ 23 ప్రభాతవార్త : ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా 500రూపాయలకే అందించే గ్యాస్ పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామని రా ష్ట పౌరసరఫరాలు,ఇరిగేషన్ శాఖా మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. హుజుర్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన రెవిన్యూ,గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలుచేస్తామని తెలిపారు.ప్రజల ఆశలను నిరాశపర్చకుండ అవినీతి రహిత పారదర్శకంగా పనిచేస్తామని పేర్కొన్నారు. 12సంవత్సరాల క్రితం హుజుర్‌నగర్ ఫణిగిరి గట్టు వద్ద నిర్మించిన గృహసమాదాయాన్ని పూర్తి చేసి అర్హులైన వారికి అందచేస్తామని తెలిపారు.

2వ పేజీలో...

# గ్యాస్ పథకాన్ని త్వరలో ప్రారంభిస్తాం : మంత్రి ఉత్తమ్



మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి రాష్ట్రంలో గృహనిర్మాణశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఫణిగిరి గట్టు వద్ద 60శాతం నిర్మించిన గృహాలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా విస్మరించింద న్నారు. కేవలం 20కోట్లు కెటాయిస్తే ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేదని కావాలని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. బిఆర్ఎస్ పాలనలో ఎక్కడైన డబుల్‌బెడ్ రూంలు నిర్మాణాలు నిలిచిపోతే వాటిని పూర్తిచేసి అర్హులైన వారికి అంద చేస్తామని తెలిపారు.ఇండ్లు నిర్మించిన అనంతరం పంపిణీలో అవినీతికి ఆస్కారం లేకుండా లబ్ధిదారులకు నేరుగా అందచేస్తామని తెలిపారు.హుజుర్‌నగర్,కోదాడు నియోజకవర్గంలో అనేక లిఫ్టులు పనిచేయటంలేదని, ఉన్న ఎత్తిపో తల పథకాల పనితీరుపై రివ్యూ సమావేశం పెట్టి నివేదికను అందించాలని ఇరిగేషన్ అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్రంలో నియంతృత్వ,నిరంకుశ,నియంత దుర్మార్గపు పాలనకు ప్రజలు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, రా ష్ట్రంలో ఇకనుంచి ప్రజాస్వామ్యబద్ధమైన స్వేచ్ఛాపరమైన పారదర్శక పాలనను కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని తెలిపారు.

### నాలుగు నెలల్లో ఇండ్ల నిర్మాణం పూర్తి చేస్తాం - మంత్రి పొంగులేటి

మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా హుజుర్‌నగర్‌లోనే ఇండ్ల నిర్మాణాలను,ఇండ్ల స్థలాలను పరిశీలంచడం జరిగిందని రెవిన్యూ,గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఫణిగిరి గట్టు వద్ద అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాన్ని నాలుగు నెలల్లో పూర్తిచేస్తామని తెలిపారు. నిర్మాణానికి అయ్యే నిధులను కూడా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 12సంవత్సరాల క్రితం ఎవరికి సాధ్యం కాని పనిని అప్పటి గృహనిర్మాణ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎండోమెంట్ ఆధీనంలో ఉన్న భూమిని 20 కోట్లు చెల్లించి రెవిన్యూ శాఖకు బదలాయించి అనంతరం వాటిని గృహనిర్మాణ శాఖకు కెటాయించేవిధంగా చర్యలు తీసుకున్నారని తెలిపా రు.80 ఎకరాల్లో నిర్మించిన 2160 ఇండ్లను ఉత్తమ్ చేతుల మీదుగా అర్హులైన వారందరికి పట్టాలు అందిస్తామని తెలిపారు.రాష్ట్రంలో ప్రజల ఆశలను,ఆలోచనలకు అనుగుణంగా పాలన ఉంటుందని తెలిపారు. ఆరు గ్యారంటీ ప థకాలకు కట్టుబడి ఉన్నామని తప్పకుండా అమలు చేసి తీరుతామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత ్వం ఆర్భాటంగా శిలాఫలకాలు వేయడం తపవ అమలుకు నోచుకోలేదన్నారు.గత ప్రభుత్వ పాలనలో ఎప్పుడైనా అధికారులతో రివ్యూ పెట్టిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములలో ఒక్క గజం కూడా వదులుకునేందుకు సిద్దంగా లేమన్నారు. బిఆర్ఎస్ చేసిన ప్రతి తప్పును ప్రజల ముందు ఉంచుతామన్నారు.సమా వేశానికి ముందు ఇద్దరు మత్రులు ఫణిగిరి గట్టు వద్ద అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ గృహాలను పరిశీలించి అధికారుల ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, అడిషనల్ కలెక్టర్ లు వెంకటరెడ్డి, ప్రియాంక, ఇరిగేషన్ సిఇ రమేష్‌బాబు, ఎస్ఇ నర్సింగరావు, ఇఇ శ్రీనివాస్, హుజుర్‌నగర్,కోదా డు నియోజకవర్గానికి చెందిన డిఇలు,ఏఇలు, డిపివో యాదయ్య, డిఆర్‌డిఏ పిడి సుందరి కిరణ్‌కుమార్, డిపిఆర్ వో రమేష్,హుజుర్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ గెల్లిఅర్చనరవి, ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డితో పాటు రెండు నియోజకవర్గంలోని నీటిపారుదల,రెవిన్యూ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

## మెజీషియన్ షోలో విషాదం



డిండి, డిసెంబర్ 23,ప్రభాతవార్త : మెజీషియన్ షో చేయడానికి వచ్చి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై వ్యక్తి మృతిచెందిన సంఘటన డిండి మండలకేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. ఈవిషాద సంఘటనకు సంబంధించి డిండి ఎస్ఐ దేరంగుల సైదులు అందించిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా ఆత్మకూర్ మండలంలోని అగ్రహంపహాడ్‌కు చెందిన మాదార్సి చరణ్(21) మండల కేంద్రంలోని ఎలకుర్తి జైపాల్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం రోజున మెజీషియన్ షో నిర్వహించారు.ఈషోకి మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, పాఠశాల ప్రైమరీ పాఠశాల, ఆదర్శ పాఠశాల,ఆల్ఫాస్కూల్,లక్ష్యా స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఫంక్షన్ హాల్లో షోని తిలకించారు. షో పూర్తయిన తర్వాత మెజీషియన్ నిర్వాహకులు ఏర్పాటు చేసుకున్న పరదాలను విప్పడానికని వధువు రూముపై ఐరన్ రాడ్కు ఉన్న పరదాని విప్పుతుండగా షార్ట్ సర్క్యూట్‌కి గురై చరణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన తోటి నిర్వాహకులు వెంటనే ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు.అక్కడినుండి కల్వకుర్తిలోని ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని బావ భరత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ సైదులు వివరించారు.

# యువకుడి దారుణ హత్య

## ప్రేమ వ్యవహారమే కారణమా



నల్లగొండ అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త: ఓ హత్య ఉదాంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నల్లగొండ జిల్లా కేంద్రంలో దారుణం జరిగింది. ఓ యువకుడిని తల మొండెం వేరు చేసి అతి కిరాతకంగా చంపేశారు. స్థానికుల వివరాల ప్రకారం తిరుమలగిరి (హాలియా) మండలం కొంపల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి సాయి అనే యువకుడిని శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. తల, మొండెం వేరుచేసి నల్లగొండలోని రైలు పట్టాలపై పడేసిపోయారు. ఈ కేసును రైల్వే పోలీసులు రహస్యంగా విచారణ చేస్తున్నారు. పోస్టుమార్టం నిర్వహించి గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని తరలించినట్లు తెలిపారు. ఈ హత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. గతంలో సాయి ఓ కాలేజీలో ఇంటర్ చదువుకునే సమయంలో ఓ వర్గానికి చెందిన అమ్మాయిని ప్రేమించాడు. ఈ ప్రేమ వ్యవహారం కొనసాగుతూ వస్తోంది. ఈ విషయం ఇంట్లో తెలియడంతో వారు అబ్బాయిని ఓసారి మందలించినట్లు సమాచారం శుక్రవారం రాత్రి టైంలో ఫ్రెండ్స్‌తో బయటకి వచ్చి ఇంటికి వెళుతున్న



సమయంలో అతడిని చంపేసి రాయినిగూడెం దగ్గర రైలు పట్టాలపై పడేసి వెళ్లిపోయారు. గ్యాంగ్‌మెన్‌లు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో వారు అక్కడకు చెరుకుని ఘటన స్థలాన్ని పరిశీలించి శవాన్ని స్వాధీనం చేసుకున్నారు.

# బావుల ఆధారంగా వరి సాగు

మొదటి పేజీ తరువాయి

అదునులోనే యాసంగి వరి సాగు చేస్తే ఆశించిన పంట దిగుబడి పొందవచ్చనే ఉద్దేశ్యంతో రైతులు ప్రతా ్యమ్నాయ మార్గాలను అన్వేషించి అమలు చేస్తున్నారు. ఖర్చుకు వెనుకాడడం లేదు. వ్యవసాయే జీవనాధారంగా భావించిన రైతులు యాసంగి వరి సాగు చేయక తప్పడం లేదు. సగర్ ఎడమ కాలువ నీటి విడుదలపై ఆశలు వదులుకున్నారు. ఈ నేపధ్యంలో కొత్త బోర్లు, బావుల నిర్మాణం వేల రూపాయలు వెచ్చించి చేపడుతున్నారు. గతంలో నిర్మించిన బావులు పూడిపోవడంతో పూడిక తొలగిస్తున్నారు. ఒక్కొక్క బావిలో పూడిక తొలగింపుకు రూ. 50 వేల వరకు ఖర్చు వస్తున్నప్పటికీ రైతన్నలు వెనుకాడని పరిస్థితి. వానాకాలంలో నష్టపోయిన రైతన్న యాసంగిపై కొండంత ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలోనే కొత్తగా బోర్లు, బావులు నిర్మిస్తున్నారు. ఒక్కొక్క కొత్త బావి నిర్మాణంతో పాటు మోటార్ ఏర్పాటు చేసుకుంటే సుమారు రూ. 150 లక్షల వరకు ఖర్చు వస్తుంది. బోర్ల నిర్మాణానిక కూడా వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. పలువురు రైతులు వెదజల్లే పద్దతిలో యాసంగి వరి సాగు చేయగా మరికొందరు రైతులు నారు మళ్లు పోసి నాట్లు వేస్తున్నారు. వ్యవసాయ శాఖ, ఎన్నెస్పీ అధికారులు మాత్రం యాసంగికి నీటి విడుదలపై స్పష్టత ఇవ్వలేదు. ఒక దశలో క్రాప్ హాలిడే ప్రకటించాల్సిందేనని సూచించారు. అయినప్పటికీ రైతులు అధికారుల మాటలు పెడచెవిన పెట్టి యాసంగి వ్యవసాయ పనులు సాగిస్తున్నారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు బోర్లు, బావుల ద్వారా పొలాలకు నీటిని సరఫరా చేసుకుంటారు. ఆ తరువాత భూగర్భ నీటి మట్టం అడుగంటితే పొలాలకు సరిపడా నీరందక రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. పెట్టిన పెట్టుబడి బూడిదలో పోసిన పన్నీరు కానుంది. మార్చి నెలాఖరు వరకు నీటి సౌకర్యం ఉంటేనే పంట చేతికొచ్చే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో వచ్చే ఫిబ్రవరి నెలాఖరు నుండి మార్చి నెలాఖరు వరకైనా నెల రోజుల పాటు సాగర్ నీటిని విడుదల చేస్తే ఎడమ కాలువ కింది రైతులకు ప్రయోజనం కలగనుంది. లేని పక్షంలో వరి పైర్లు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడక తప్పదు. రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటి విడుదలకు సహకరిస్తారని రైతులు ఆశలు పెట్టుకున్నారు. వచ్చే ఫిబ్రవరి నెలాఖరు నుండి మార్చి నెలాఖరు వరకు తాగు నీటి పేరుతోనైనా నెల రోజుల పాటు సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేయిస్తారని రైతులు భావిస్తున్నారు. మంత్రి ఉత్తమ్‌ను కలిసి విన్నవించేందు రైతులు సమాయాత్తమవుతున్నారు. ప్రస్తుత పరిస్థితులు సాగర్ నీటి విడుదలకు అనుకూలంగా లేనందున చివర్లోనైనా నెల రోజుల పాటు విడుదల చేయిస్తే కష్టాలు గట్టెక్కుతాయని రైతులు అంటున్నారు. సాగర్ ఎడమ కాలువ కింద ఎక్కువ శాతం నల్లగొండ, సూర్యాపేట జిల్లాలతో పాటు ఖమ్మం జిల్లా రైతులకు కూడా ప్రయోజనం కలగనుంది. ఎడమ కాలువ కింద సమారు 5.50 లక్షల ఎకరాలు సాగు లక్ష్యంగా నిర్దేశించారు. కొంత మేరకైనా రైతులు లబ్ది పొందాలంటే నీటి విడుదల అవసరమంటున్నారు. కొందరు రైతులు భూములను బీళ్లుగానే ఉంచారు. మరికొందరు మాత్రం కొత్తగా వ్యవసాయ బావులు, బోర్లు నిర్మిస్తూ యాసంగి వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు. రైతులకు పరిస్థితులు ఏ మేరకు అనుకూలించనున్నయో వేచి చూడాల్సిందే. రైతులు రైతుబంధు పెట్టుబడి సాయంకై ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత ్వం ఎకరం భూమి ఉన్న రైతులకు మాత్రమే వారి ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేస్తుంది. మిగిలిన రైతులకు నిలిపివేయడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ పథకం అమలులో ప్రభుత్వం పరిమితులు విధించే యోచనలో ఉండడంతో ఎకరం దాటిన రైతులకు పెట్టుబడి సాయం అందలేదు. ప్రభుత ్వ స్పష్టతకై రైతులు ఎదురు చూస్తున్నారు.

## ఆడపిల్లలు సమాజానికి మణిహారం...ఆడపిల్లలను కాపాడుదాం..

-బేటి బచావో- బేటి పడావోపై గుడిపల్లి పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు

-ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ మంజుల

పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్23,ప్రభాతవార్త:

ఆడపిల్లలు సమాజానికి మణిహారం లాంటి వారు, ఆడపిల్లలను, మహిళలను సంరక్షణ చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నదని గుడిపిల్లి సెక్టారు సూపర్ వైజర్ కె,మంజుల అన్నారు,శనివారం నాడు గుడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు బేటి బచావో- బేటి పడావోపై అవగాహన సదస్సును నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు బాల్యవివాహం వలన కలిగే నష్టలపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు, ఉపాద్యాయులు, విద్యార్థులతో కలిపి సమావేశం ఏర్పాటు చేశారు,ఈ సందర్బంగా ఐసిడిఎస్ అధికారి కె.మంజుల మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ కోరకు ఉన్న చట్టాలు,హక్కులపైన వారికి అవగాహణ కల్పించారు.మహిళలు అన్నిరంగాల్లో పోటీ పడటంతో పాటు ముందంజలో ఉండాలని అన్నారు.గ్రామాలలోని తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనంలో పెళ్లిళ్ల చేయడం వలన వచ్చే అనార్థాలు గురించి తెలియ చేయాలని ఆమె తెలిపారు, యుక్త వయస్సు వచ్చిన తరువాతే బాలికలకు



పెళ్లిళ్ల చేయాలన్నారు. మహిళలు అన్ని రంగాలల్లో ముందుండాలని విద్యార్థులకు సూచించారు, అమ్మాయిలు, అబ్బాయిల కంటే దేనిలో తక్కువ కాదని ఇద్దరు సమానం అని గ్రామలలోని తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ప్రదానోప్యాదాయులు ప్రభుదాసు, సిరాజ్‌హాస్సేన్, వెంకటయ్యా, పద్మ, జయంతి, అలివేలు పాల్గొనా న్నరు.

# రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రణాళికలు



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త:

అప్పుల ఊబిలో కూరుకుపోయిన తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి తనదైన శైలిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నాడని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతేపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటమే పార్టీలకతీతంగా అందరిని కలుపుకొని 1వ తేదిన ఉద్యోగులకు జీతాలు ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని అన్నారు. 6,71,757 కోట్లు అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి ప్రతి రంగంలో నిర్మాణాత్మక దృష్టితో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు ముఖ్యమంత్రి రూపొందిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి అన్ని ప్రభుత్వ శాఖల వారు సమస్యలు, ఉద్యోగాల కల్పన, రోడ్లు, ప్రభుత్వ పాఠశాలల తదితర అన్ని గ్రామాల సమస్యలపై తనకు నివేదికలు అందించినట్లయితే ప్రాదాన్యత క్రమంలో వీటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయనతెలిపారు. పనిచేసే వారిని ఉద్యోగులను కాపాడుకుంటాం అని ఆయన వివరించారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి బొప్పని స్వర్ణలత, వైస్ ఎంపిపి పెద్దబొస్క మాదవి, పిఏసిఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, యండిఓ యాద హరికృష్ణ, తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి, వివిధ గ్రామాల యంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం చెప్పాలి

చిట్యాల, డిసెంబర్ 23,ప్రభాతవార్త:

భారత పార్లమెంట్‌లో ముష్కరులు దాడిచేస్తే అట్టి భద్రతా వైఫల్యాలను కప్పిపుచ్చు కోవడానికి ప్రధాన మోడీ, హోం మంత్రి అమిత్‌షా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు విమర్శించారు.చిట్యాలలో స్థానిక మేకల లింగయ్య స్మారక భవన్‌లో శనివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ చరిత్రలో 146 మంది పార్లమెంట్ సభ్యులు ఒకేసారి సస్పెండ్ చేయడం బిజెపికి చెల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు.



ముష్కరులకు పార్లమెంట్ ప్రవేశానికి అనుమతి టోకెన్లు ఇచ్చిన పార్లమెంట్ సభ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జెల్లల పెంటయ్య, మండల పార్టీ నాయకులు సుదాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 23:

అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన రువ్వ వినోద్ తండ్రి రువ్వ సాంబయ్యకు బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శనివారం అర్థిక సహాయాన్ని అందజేశారు. సాంబయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ అస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని సమాచారం తెలుసుకొని 5వేల రూపాయల అర్థిక సహాయాన్ని బుసిరెడ్డి పాండురంగారెడ్డి అందజేశారు.



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నాగార్జునసాగర్,డిసెంబర్ 23, ప్రభాతవార్త:




సాగర్ హిల్‌కాలనీ న్యూ కిడ్స్ పబ్లిక్ స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులు శాంతా క్లాస్, దేవా దూతల వేషధారణలో ఆకట్టుకున్నారు. కేక్‌కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఒకరికొకరు క్రిస్మస్ బహుమతులు అంద జేసుకున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు డ్యాన్సులు వేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నరసింహా, ఉపాధ్యాయులు నాగరాజు, రజియా, మంగాదేవి, హుస్సేన్‌బి, నాగమణి, హసీనా, ఆమని, మల్లికా, స్నేహలత, నిహారిక, మరియం, విజయ్ ఈదయ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో టెక్నికల్ అసిస్టెంట్ మృతి

-కుటుంబా సభ్యులను పరామర్శించిన జిల్లా డిఆర్‌డిఏ పిడి కాళిందిని

పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్23,ప్రభాతవార్త:



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ కుంటిగోర్ల రవికుమార్ శుక్రవారం నాడు తన స్వగ్రామాన్నికి వెళ్లుతుండగా మార్గ మాద్యలో అనుముల మండలం మారేపల్లి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం జరిగి అక్కడిక్కడే మృతి చెందినట్లు ఏపివో శ్రీనివాస్ తెలిపారు, మృతుడు 2017 నుంచి ఇప్పటి వరకు 7సంవత్సరాలుగా పిఏపల్లి మండలంలోని మహాత్మాగాంధీ జాతీయ ఉపాధీహామి ఫథకంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేసినాడు, ప్రస్తుతం మండలంలోని మూనావత్ తండ, పోల్కంపల్లి, ఘన్‌పురం, అంగడిపేట, మేడారం, అక్కంపల్లి, దుగ్యాల, ఘట్ నెమలిపురం, గ్రామాలకు టెక్నికల్ అసిస్టెంటుగా పని చేస్తున్నారు,ఈ విషయం తెలుసుకున్న జిల్లా డిఆర్‌డిఏ పిడి కాళిందిని, ఎంపి డివో ఆజ్మీరా దేవిక, ఎంపివో మోహన్‌రెడ్డి,ఎపివో శ్రీనివాస్,తోటి ఉద్యో గాస్తులు గిరిబాబు, దశరథరెడ్డి, అలివేలు,ఫీల్డ్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.



## ఘనంగా ముక్కోటి ఏకాదశి

నాగార్జునసాగర్,డిసెంబర్ 23, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్‌లో శనివారము ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పైలాన్ కాలనీలోని కోదండ రామాలయంలో ఆలయం అర్చకులు కురుమేటి శ్రీపాద వెంకట శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు కులుకురుమేటి శ్రీపాద వెంకట శివకుమార్ శర్మ మాట్లాడుతూ తెల్లవారుజాము నుండే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని ఈరోజు ఎంతో విశిష్టత కలిగి ఉందని అన్నారు. హిల్‌కాలనీలోని సత్యనారాయణ స్వామి దేవాలయంలోనూ ఉత్తర ద్వారా దర్శనం చేసుకుంటారు. ఈ దేవాలయంలో అర్చకులు రాధాకృష్ణ మాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైష్ణవ ఆలయాలలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయాలలో భక్తుల సందడి నెలకొంది.

## జెడ్పి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎంపిపి

గుర్రంపోడ్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:

నూతన శాసన సభ్యులుగా ఎన్నికై నేడు నల్లగొండ జిల్లా సర్వసభ్య సమావేశంలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్‌రెడ్డి, దేవర కొండ శాసన సభ్యులు బాలు నాయక్, నకిరేకల్ ఎమ్మెల్యే శాసనసభ్యులు వేముల వీరేశంలను ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*కోదాడ రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



స్థానిక తేజ పాఠశాలలో శనివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రీప్రైమరీ విద్యార్థులు దేవదూతలుగా, శాంటాకా ్లజ్ వేష ధారణలు ధరించి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జానకి రామయ్య మాట్లాడుతూ ప్రపంచ శాంతి కొరకు మనుషులను రక్షించు ట కొరకు యేసుప్రభువు జన్మించాడని, ఆ దయామయుని జీవితం మనందరికీ ఆదర్శమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు అప్పారావు, సెక్రటరీ సంతోష్‌కుమార్, హైస్కూల్, ప్రైమరీ స్కూల్ ఇంచార్జిలు రామ్మూర్తి, ఝాన్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యంగా చేయాలి

*కోదాడ రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



కోదాడ కోర్టు ఆవరణలో జిల్లా కలెక్టరేట్ నుండి మంజూరైన రూ. 10 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కోదాడ ప్రిన్సిపల జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, జూనియర్ సివిల్ అడిషనల్ జడ్జి భవ్యశ్రీలు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను గుత్తేదారులు నాణ్యంగా పూర్తి చేయాలన్నారు. కోదాడ కోర్టుల అభివృద్ధికి నిధులు మంజూరు కావడం హర్షణీయన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున, ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాసనాయుడు, ప్రధాన కార్యదర్శి సాధు శరత్‌బాబు, కోశాధికారి పాషా, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు

*కోదాడ రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



కోదాడ పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. శనివారం పట్టణంలో బస్టాండ్ సెంటర్‌లో ట్రాఫిక్‌ను పరిశీలించి మాట్లాడారు. అనంతగిరి రోడ్డులో ట్రాఫిక్ సమస్యను విలేకరులు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లగా తప్పకుండా సమస్యను పరిష్కరిస్తామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పునరుద్ధీకరణ త్వరలో చేపడతామన్నారు. అనంతరం కోదాడలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్‌ను పరిశీలించారు. వినియోగదారులకు నాణ్యమన పెట్రోల్‌ను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రకాష్, సీఐ రాము పాల్గొన్నారు.

## విద్యుత్ గ్రీవెన్స్‌డేలో 28 ధరఖాస్తులు

*అనంతగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శనివారం గ్రీవెన్స్‌డే నిర్వహించారు. వివిధ అంశాలకు సంబంధించి 28 ధరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఎస్ఈ సిహెచ్. పాల్‌రాజు మాట్లాడుతూ గ్రీవెన్స్‌డేను ఉపయోగించు కోవాలన్నారు. ధరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎక్కడ ట్రాన్స్‌ఫార్మర్‌లు అవసరం అనుకుంటే మంజూరు చేయిస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్న గ్రీవెన్స్‌డేను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అమీనాబాద్ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సమస్యలపై ధరఖాస్తును అందజేసినట్లు తెలిపారు. గ్రామంలో ప్రధానంగా ఉన్నత పాఠశాలను ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వల్ల అనేక ప్రమాదాలు పొంచి ఉన్నాయన్నారు. అనేక పర్యాయాలు పాలకులు, అధికారులకు విన్నవించినప్పటికీ స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ సమస్యను పరిష్కరించి విద్యార్థులకు, గ్రామస్తులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ కీర్తిరెడ్డి, సర్పంచ్‌లు జొన్నలగడ్డ కోటేశ్వరరవు, లైన్ ఇన్‌స్పెక్టర్ ఉమ, నలమాద హరీష్, లైన్‌మెన్ జహీర్ తదితరులు పాల్గొన్నారు.



## జానపద నృత్యంలో కిట్స్ విద్యార్థినికి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి

*కోదాడ రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన యువజన ఉత్సవాల్లో కోదాడ కిట్స్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థిని ధరావత శైలజ జానపద నృత్యంలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ తెలిపారు. శనివారం విద్యార్థినిని అభినందిస్తూ ఆయన మాట్లాడుత కళాశాలలో విద్యతో పాటు సాంస్కృతిక కళారంగాల్లో ప్రత్యేక శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కళ, విద్యా, క్రీడా రంగాల్లో రాణించాలన్నారు. కాగా శైలజ జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా మెమొంటో, ప్రశంసా పత్రం అందుకుంది. ఈ సందర్భంగా శైలజను కళాశాల అకడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరావు. డైరెక్టర్ సిహెచ్. నాగార్జురావ, ప్రిన్సిపాల్ గాంధీ, డాన్స్‌మాస్టర్ పేరిణి నాగేశ్వరరావు, హెచ్‌వోడీలు, అధ్యాపకులు అభినందించారు.

## విద్యుత్ గ్రీవెన్స్‌డేలో 18 ధరఖాస్తులు

**నడిగూడెం, డిసెంబర్ 23 ప్రభాతవార్త** :స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శనివారం గ్రీవెన్స్‌డే నిర్వహించారు. వివిధ అంశాలకు సంబంధించి 18 ధరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఎస్ఈ సిహెచ్. పాల్‌రాజు మాట్లాడుతూ గ్రీవెన్స్‌డేను ఉపయోగించుకోవాలన్నారు. వచ్చిన 18 ధరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎక్కడ ట్రాన్స్‌ఫార్మర్‌లు అవసరం అనుకుంటే మంజూరు చేయిస్తానన్నారు. లోవోల్టేజి సమస్యలుంటే పరిష్కరిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్న గ్రీవెన్స్‌డేను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకట కృష్ణయ్య, ఏడీఈ వినోద్‌కుమార్, ఏఈ సైదా తదితరులు పాల్గొన్నారు.






## ఆలయాల్లో వైకుంఠ ఏకదశి వేడుకలు

*నడిగూడెం, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం వైకుంఠ ఏకాదశి ఏడుకలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వైష్ణవ ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఉత్తర ద్వారదర్శనం చేసుకున్నారు. వేకువజామున తలంటుస్నానాలను చేసి ఆలయాలను దర్శించుకుని శ్రీ మహావిష్ణువు కృపకు పాత్రు లయ్యారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి, శ్రీషిర్డి సాయిబాబా మందిరం, సిరిపురం, శ్రీరంగాపురం, రత్నవరం, తెల్లబెల్లి, వేణు గోపాలపురం తదితర గ్రామాల్లో శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖరశర్మ, చక్రధరాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ముక్కోటి ఏకాదశి ప్రాధాన్యతను తెలియజేశారు. భక్తులు స్వామి వారికి పండ్లు నైవేద్యంగా సమర్పించారు. పంచామృతాలతో పూజలు చేపట్టారు. భక్తులు ఉపవాస దీక్షలను ఆచరించారు. ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## సిరిపురంలో రైతు దినోత్సవం

*నడిగూడెం, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం గ్రామపంచాయితీ కార్యాలయంలో శనివారం సిరి ఫౌండేషన్ ఆధవర్యంలో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అభ్యుదయ రైతు వాసికర్ల శేషుకుమార్‌ను ఘనంగా సన్మానించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి మాట్లాడుతూ వ్యవసాయంలో మెళకువలను పాటించాలన్నారు. సేంద్రీయ, నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతుల సంక్షేమానికి పభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యరకమంలో ఏఈవో వినోద్, పసుపులేటి జనార్ధన్, కాసాని వెంకటేశ్వర్లు, బుచ్చిరాములు, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ దుస్తుల పంపిణీ

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 23 ప్రభాతవార్త:*



సంస్థాన్‌నారాయణపురంలోని మండల పరిషత్ కార్యాలయంలో క్రైస్తవ మతస్తులకు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన నూతన వస్త్రాలను శనివారం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి క్రైస్తవ మతస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ, ఎంపిడిఓ రాములు, సర్పంచులు మైళ యాదవరెడ్డి, కట్టెల భిక్షపతి, వాంకుడోతు సోమ, ఎంపిటిసిలు బచ్చనగోని గాలయ్య, ఆర్ఐలు, ఫాస్టర్లు తదితరులున్నారు.

## ఘనంగా మాతృ, పితృ పాద పూజా మహోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, డిసెంబర్, 23 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని ట్రినిటీ పాఠశాలలో మాతృ, పితృ పాద పూజా మహోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు దంపతులు, ఆర్డిఓ జగన్నాథరావులు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన చిన్నారులు తల్లిదండ్రుల భక్తి శ్రద్ధలతో పూజించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఎంతో భావోద్వేగానికి గురయ్యారు. పిల్లలను దగ్గరకు తీసుకుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్‌రెడ్డి. గాంధీ గ్లోబల్ ట్రస్టు ఫ్యామిలీ ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె బాలక్రిష్ణ, బొబ్బిళ్ల మురళి తదితరులున్నారు.

## వావిళ్లపల్లిలో దివీస్ ఉచిత వైద్య శిబిరం

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 23 ప్రభాతవార్త*




సంస్థాన్‌నారాయణపురం మండలం వావిళ్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు దివీస్ యాజమాన్యం సౌజన్యంతో సమకూర్చిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అదే విధంగా విద్యార్థులకు దివీస్ యాజమాన్యం సమకూర్చిన స్కూల్ బ్యాగులు, సాండిల్స్‌ను ప్రధానోపాధ్యాయులు పారిజాత చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ తదితరులున్నారు.

## ఏర్పాట్లు అభినందనీయం

*మునగాల, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



మండల పరిధిలోని శ్రీ స్వయంభు వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేసిన ఏర్పాట్లు అభినందనీయమని ఉమ్మడి నల్లగొండ జిల్లా దేవదాయశాఖ సహాయ కమీషనర్ మహేంద్రకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 450 ఏళ్ల క్రితం వెలసిన వెంకటేశ వ్వరస్వామి ఆలయంలో స్వామి వారిని వేడుకుంటే కోరిన కోరికలు తీరుతాయనే నమ్మకంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని భక్తుల రాక కోసం ఏర్పాటుల చేశారు. వైకుంఠ ఏకాదశి వేడుకలకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూజలు చేపట్టారన్నారు. 65వ నెంబర్ జాతీయ రహదారిపై వాహనదారులకు పార్కింగ్ ఏర్పాటు చేసి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయడం పట్ల ఆలయ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. స్వామి వారికి దూప దీప నైవేద్యాలు అందించడంలో ఆలయ అర్చకులు కందాళ శ్రీనివాసాచార్యులు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఆయన వెంట ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

# కన్నుల పండుగగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

*చౌటుప్పల్, డిసెంబర్, 23 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో స్వయంభు ఆది మహా విష్ణువు దేవాలయంల వార్షిక బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశిమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఉత్తర వైకుంఠ ద్వార దర్శనమం, లక్ష్మీ, హనుమాన్, మూల మంత్ర మహోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సహిత ఆదిమహావిష్ణు స్వామి వారి సేవ కార్యక్రమాలను నిర్వహించారు. వేడకల్లో ఆలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి, బూడిద యుగేందర్‌రెడ్డి, గట్టు సుధాకర్, ఉత్సవ కమిటీ, ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులున్నారు. అదే విధంగా వలిగండ రోడ్డులోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ స్వామి దేవాలయంలో వైకుంఠ ముక్కోటి ఏకాదశమి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనం, ప్రత్యేక



పూజలు నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య, ఆలయ చైర్మన్ సుర్కంటి మహేందర్‌రెడ్డి, కానుగు శేఖర్, తోర్పునూరి మల్లేశం, చెవ్వగోని మహేష్ తదితరులున్నారు.

## ముగిసిన 51వ కమీషన్

*అనంతగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

ఉమ్మడి నడిగూడెం మండలంలోని తెల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అవినీతి, అక్రమాలపై 2022 అక్టోబర్‌లో ఏర్పాటు చేసిన 51వ కమీషన్ విచారణ ఎట్టకేలకు ముగిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జనరల్‌బాడీ మీటింగ్‌కు సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం. వివరాల్లోకి వెళితే ఉమ్మడి నడిగూడెం మండలంలోని వాయిలసింగారం, తెల్లబెల్లి గ్రామాలకు చెందిన సుమారు 1200 మంది ఖాతాదారులతో 1939లో ఏర్పాటైన సహకార సంఘంలో ఎన్నడూ లేని విధంగా అవినీతి చీడ అలుముకున్న విషయం తెలిసిందే. సొసైటీ చరిత్రలో లేని విదంగా పాలకవర్గం రద్దు కావడం ఇందుకు నిదర్శనం. సహకార సంఘంలో దీర్ఘకాలం పనిచేసిన సిబ్బంది అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు రావడంతో రైతులు ఉన్నతాధికారులకు పిర్యాధు చేయగా విచారణ నిమిత్తం అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణ ఆధ్వర్యంలో 51వ కమీషన్‌ను ఏర్పాటు




చేశారు. 13 నెలల విచారణ అనంతరం ఉన్నతాధికారులకు కమిటీ నివేదిక అందజేసినట్లు, ఆ నివేదికను ప్రాథమిక సహకార సంఘం తెల్లబెల్లిలో జనరల్ బాడీ మీటింగ్‌కు పంపనున్నట్లు డీసీవో శ్రీధర్ తెలిపారు. జనరల్ బాడీ మీటింగ్ అనంతరం తగు చర్యల నిమిత్తం నివేదికను సిద్దం చేసి తగు చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు తెలిపారు.

## క్రైస్తవులకు దుస్తుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం

*బీబీనగర్, డిసెంబర్, 23 ప్రభాతవార్త*

క్రిష్టమస్ వేడుకలను పురస్కరించుకుని క్రైస్తవులకు శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. క్రిస్మస్ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ ్యలక్ష్మ శ్రీనివాస్‌గుప్తా, ఎంపిటిసిఇలు గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఓ శ్రీవాణి తదితరులున్నారు.



## కన్నుల పండుగగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

*బీబీనగర్, డిసెంబర్, 23 ప్రభాతవార్త*



వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని మండలంలోని పలు వైష్ణవ దేవాలయాలు శనివారం భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని వేణుగోపాల స్వామి ఆలయంతో పాటు మహాదేవపురం, రహీంఖాన్‌గూడెం, వెంకిర్యాల, కొండమడుగు తదితర గ్రామాల్లోని వైష్ణవ దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తమ ద్వారం ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా, కడెం లతా రాజేష్‌బాబు, దేవరకొండ వేణుగోపాల్, మంచాల రవికుమార్, అరిగె సుదర్శన్, నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, రాచమల్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

*మునగాల, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండల పరిధిలోని బరాఖత్‌గూడెం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉత్తర ద్వారదర్శనంగా స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఘనంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ముక్కోటి సందర్భంగా స్వామి వారిని ఉత్తర ద్వారదర్శనంగా దర్శించుకుని పూజలు నిర్వహిస్తే పుణ్య ఫలితాలు కలుగుతాయని నమ్మకంతో భక్తులు పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు చేపట్టారు. సూర్యాపేట, ఖమ్మం, నల్లగొండ, కృష్ణా తదితర జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వేకువజాము నుండే వాహనాల్లో వచ్చి ఉత్తర ద్వారదర్శనం చేసుకున్నారు. ఉత్తర ద్వారదర్శనంగా పేరుగాంచిన పురాతన ఆలయంలో ముక్కోటి సందర్భంగా ప్రతి ఏటా భక్తుల తాకిడి పెరగడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తుగా ప్రత్యేక ఏర్పాట్లుగావించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఎస్ఐ లోకేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కందాళ శ్రీనివాసాచార్యులు, సర్పంచ్ కొప్పుల వీరమ్మ, సతీష్, సామేల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## క్రైస్తవ సోదరులకు దస్తులు పంపిణీ

నాగార్జునసాగర్,డిసెంబర్ 23, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్‌లో సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం క్రిస్టమస్ సందర్భంగా దుస్తుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా 35 సంఘాలకు జంగయ్య దస్తుల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్య క్రమం లో నాగార్జునసాగర్ పాస్టర్లు కోటేశ్వర్ రావు,రాబర్ట్ రాఫాజీ సేవకుల సమక్షంలో బట్టల పంపిణీ కార్యక్రమం జరిగినది. క్రైస్తవ సోదరులు కాంగ్రెస్ ప్రభుత్వానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## పలు గ్రామాలలో వైకుంఠ ఏకాదశి శోభ
### ఆలయాలలో భక్తుల సందడి

గుర్రంపోడ్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



గుర్రంపోడ్, కొప్పోల్, పాల్వాయి,నడికూడ, చేపూర్ గ్రామాలలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి వారిని అలంకారాలతో ముస్తాబు చేసినారు. సహజంగా మార్గశిర మాసం పుణ్యమా పుష్య మాసాల సందులో ధనుర్మాసంలో ఏకాదశి వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పూజలు చేసిన ధూపదీప నైవేధ్యాలతో స్వామి వారికి పూజలు చేశారు. ఈ ముక్కోటి ఏకాదశి సంవత్సరంలో వచ్చే24 ఏకాదశిలలోనూ అత్యంత పవిత్రమైనది ముఖ్యమైనది. విశేషమైనది వైకుంఠ ఏకాదశి పవిత్రమైన ముక్కోటి ఏకాదశి రోజు చేసే ఏకాదశి వ్రతం విష్ణు పూజ కోటిరెట్టు ఫలితాన్ని ఇస్తుందని పురాణాలు చెబుతున్నాయి. పూజా కార్యక్రమం ఆలయ రోహితుడు నిమ్మగడ్డ సత్యనారాయణ భక్తులతో నిర్వహించడం జరిగింది.

## ఎమ్మెల్యే వేముల వీరేశంకు సన్మానం

కేతేపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



కేతేపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి తొలిసారిగా ముఖ్య అతిధిగా హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఘనంగా సన్మానించారు. అనంతరం మండల వైస్ చైర్మన్ చిన్న బొస్క మాధవి పుట్టిన రోజు సందర్భంగా కేక్‌కట్‌చేసి ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి బొప్పని సరోజ, వైస్ ఎంపిపి చిన్న బొస్క మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పివి వర్ధంతి వేడుకలు

రామన్నపేట, డిసెంబరు23 ప్రభాతవార్త



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టి ఆద్వర్యంలో మాజి ప్రదాని పివి నర్సింహరావు వర్ధంతి వేడుకలను శనివారంఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ ఆవరణలో మాజి ప్రదాని పివి చిత్ర పఠానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్ ఎంపిటిసి వనం హర్శిని చంద్రశేఖర్ మండల ఎస్సీ సెల్ అద్యక్షులు గురుకు శివ,మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాని,మండల ఎన్ ఎస్ ఐ అద్యక్షులు మోటె క్రాంతి,మండల కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నాసర్,గొలుసుల ప్రసాద్,మేడి శంకర్, రాయిని అంజయ్య,మహమ్మద్ జాని,లెంకల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటికి మురిసన భక్తకోటి
### ఉత్తరద్వార దర్శనానికి బారులు తీరిన భక్తులు
### నేత్రపర్వంగాఏకాదశి మహాయజ్ఞం

కట్టంగూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త



ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వదినాన్ని భక్తజనులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. శ్రీమహావిష్ణువు పర్వదినంగా చెప్పుకునే ముక్కోటి ఏకాదశి శ్రీవారికి ప్రీతిపాత్రమైన శనివారం రోజున రావడంతో మరింత పవిత్రంగా భావించి భక్తజనులు పూజలు చేశారు. ముక్కోటి ఏకాదశి పండుగను మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా తెల్లవారుజామున నాలుగు గంటల నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించి ఆలయం వద్దకు చేరుకొని ఉత్తర ద్వారానికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఉత్సవమూర్తులు మొదటగా ఉత్తర ద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించిన అనంతరం భక్తజనులు నారాయణ స్మరణలతో ఉత్తర ద్వారం ద్వారా ఆలయంలోకి వెళ్లి స్వామి వారిని దర్శించుకుని పులకించిపోయారు. ఉత్తర ద్వారం ఉన్న ముక్కోటి రోజు స్వామివారిని దర్శించుకుని కోరిన కోరికలు తీరుతాయని ప్రాచుర్యంలో ఉండడంతో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం శ్రీలక్ష్మీనారాయణ స్వామి మహాలక్ష్మి అమ్మవారికి, శ్రీదేవిగోదా సమేత రంగనాయక స్వామివారికి, శ్రీసీతారామచంద్రస్వామి హనుమాన్ లతో పాటు కనకదుర్గ అమ్మవారు, శ్రీచక్రానికి ప్రత్యేక పూజలు చేసి పంచామృతాలతో అభిషేకం చేశారు. ఆలయపూజారి శ్రీరామడుగు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో వైకుంఠ పూజలను వైభవంగా నిర్వహించారు. అనంతరం వార్షిక శ్రీలక్ష్మీ నారాయణ స్వామి వారి ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమంలో భాగంగా త్రయోదశ 13వ యజ్ఞ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.ముక్కోటి పర్వదినాన ఏకాదశి జ్ఞానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై యాగక్రతువును నిర్వహించారు.అనంతరం గీతా జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు భగవద్గీత పారాయణం చేశారు. ఈపూజా కార్యక్రమాల్లో ఇల్లందుల కృష్ణమూర్తి మనెమ్మ, మందుల రామ్మూర్తి సంధ్య, మీలా వేణుమాధవ్ పావని, కడవేరు మల్లికార్జున్ కృష్ణవేణి, రెడ్డిపల్లి సైదులు సైదమ్మ, గుండు వెంకన్న రూప, రాపోలు వెంకటేశ్వర్లు లక్ష్మి దంపతులు, ఆలయ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, వార్డుసభ్యులు కాపుగంటి గోపి, భక్తులు కోమటి భాస్కర్, బండారు అరుణ్‌కుమార్, చిక్కు బుచ్చిబాబు, రాపోలు విజయకుమార్, కాపుగంటి రాజ్యం, ఇల్లందుల పద్మ, బండారు నాగమ్మ, కోమటి సుశీల, లింగంపల్లి ఎల్లమ్మ, కల్పన, శ్రీపాద లలిత తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ టికెట్ చామల కిరణ్ కుమార్‌కె ఇవ్వాలి: అలుగుబెల్లి

కేతేపల్లి, డిసెంబర్ 23,ప్రభాతవార్త:

భువనగిరి పార్లమెంట్ టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ఇవ్వాలని టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్రెడ్డి అదిష్టానాన్ని కోరారు. గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ సేవ చేస్తున్నాడు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉంటూ అన్ని కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేస్తూ కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపి 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పాలనను అంత మొందించి కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలవడానికి కృషిచేసినాడు. విద్యావంతుడు సౌమ్యుడు మృదుస్వభావి బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ప్రజానాయకుడు అయిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి భువనగిరి పార్లమెంట్ టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యతను కాంగ్రెస్ కార్యకర్తలను తీసుకొని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేటందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మాజీ డిసిసి ఉపాధ్యక్షుడు జటంగి వెంకటనర్సయ్య యాదవ్, డిసిసి కార్యదర్శి కోట పుల్లయ్య, కేతేపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు భయ్యా ముత్తయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు జటంగి సైదులు యాదవ్, మండల యాదవ్ సంఘం అధ్యక్షుడు గురుస్వామి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి
### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త



యువత స్వయంశక్తితో ఎదిగి నలుగురికి ఉపాధి కల్పించేలా ఉండాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రం లో వీరేశం వీరాభిమాని ఆకుల సోమేశ్వర్ నూతనంగా ఏర్పాటుచేసిన టీపాయింట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లా డుతూ యువత స్వయం ఉపాధి సాధించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే వీరేశాన్ని సోమేశ్వర్ దంపతులు ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమాలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య,మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, స్థానిక సర్పంచి చెనగోని సతీష్,మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చెరుకు యాదగిరి,గట్టిగొర్ల సత్తయ్య,మిట్టపల్లి శివశంకర్, రెడ్డిపల్లి వీరస్వామి,దార బిక్షం,బూరుగు శ్రీను,ముక్కాముల శేఖర్,మర్రి రాజరత్నం,దాసరి యాదగిరి, ఐతగోని సైదులుగౌడ్, అంతటి రామకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి పుత్ర పురస్కారం


నడిగూడెం, డిసెంబర్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపి భూమి పుత్ర పురస్కారాన్ని అందకున్నారు. మహ బూబాబాద్ జిల్లా కేంద్రంలో రైతు సహాయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పలువురు అభ్యుదయ రైతులు,సామాజిక కార్యకర్తలకు భూమి పుత్ర పురస్కారాలను కూడా అందజేశారు. ఈ కార ్యక్రమంలో గోపి కూడా భూమి పుత్ర పురస్కారాన్ని కూడా అందుకున్నారు. ఆయనను ఘనంగా సన్మానించారు. పురస్కారం రావడంతో తనకు మరింత భాద్యత పెరిగిందన్నారు. వ్యవసాయ అభివృద్ధికి గ్రామాల్లో రైతులకు వరి సాగులో తీసుకోవాల్సిన మెళకువలపై వివరించనున్నట్లు గోపి పేర్కొన్నారు. పురస్కారం అందుకోవడం పట్ల పలువురు హర్షం ప్రకటించారు.



## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

డిండి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



చనిపోయిన తమ మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి తమవంతు తోడ్పాటును అందించారు పూర్వ విద్యార్థులు. వివరాల్లోకి వెళితే డిండి మండల కేంద్రంలోని ఉన్నతపాఠశాలకు చెందిన 1999-2000 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థి తోకల దేవేందర్ గత ఏడాది మృతిచెందాడు. దీంతో విషయం తెలుసుకున్న ఆ బ్యాచ్‌కు చెందిన సహచర మిత్రులు తమ మిత్రుడు దేవేందర్ కుటుంబాన్ని ఆదుకోవాలన్న ప్రయత్నం లో భాగంగా వారు సేకరించిన రూ.60వేలను శనివారం దేవేందర్ భార్య తోకల శివలీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జంగయ్య, సురేష్, సమ్మద్, ఖలీల్, రమేష్, ఆంజనేయులు, జ్యోతి, రాధిక పాల్గొన్నారు.

# బూరుగడ్డ వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 23 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డలో వేంచేసియున్న ఆదివరాహ లక్ష్మీనృసింహవేణుగోపాలస్వామి ఆలయంలోధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా సుప్రభాతసేవ,ఆరాధన,గోదా అమ్మవారికి అభిషేకం,మరియు అష్టోత్తర శతనామావళి,గో తనామాలు ,సేవాకాలం,ఆరగింపు,స్వామివారికి,అమ్మవారికి అళ్వారులకు మంగళ శాసనాలు,7వ పాశురతాత్పర్యం,తదనంతరం స్వామివారి రుక్మిణిసత్యభామ సమేత వేణుగోపాలస్వామివారి ఉత్సవమూర్తులను బూరుగ డ్డ మాచారం గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు.అలాగే ఉత్తరద్వారా దర్శనంద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.ఈ పూజా కార్యక్రమాల్లో హుజూర్‌నగర్ ఆర్డీవో ఎన్.జగదీశ్వర్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటి చైర్మన్ గండు సైదులు,అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు,మనోహరాచార్యులు,ధర్మకర్తలు సురభికుశేల్,గువ్వల కిట్టయ్య,ఆకుల గురవయ్య,అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్,మంత్రిప్రగడ వెంకటేశ్వరరావు,పులిపాటి వెంకటేశ్వర్లు,సూర్యనారాయణమూర్తి,యరగాని గురవయ్య,నర్సింహారావు,రాగం లింగయ్య,యరగాని పూర్ణ,మాడ్గుల కనకయ్య,చిమట సోమలింగం ,లింగయ్య,గోవిందరెడ్డి,ఎల్లయ్య, కిరణ్‌గౌడ్,రమేష్, ఉపేందర్,భక్తులు పాల్గొన్నారు.



# వైభవంగా ముక్కోటి ఏకాదశి

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని వేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి కార్యక్రమం భక్తజన సందోహంగా రంగరంగవైభవంగా జరిగింది.తెల్లవారుజామునుండే భక్తులు స్వామివారిని ఉత్తరద్వార దర్శనం ద్వారా దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున క్యూ లైన్లలో నిలుచున్నారు.ఈ దేవాలయం కాకతీయుల నాటి పురాతన దేవాలయం కావడంతో ఉత్తరదిశవైపె నిర్మించారు.కాబట్టి ప్రతి సంవత్సరం ఇక్కడ భక్తులు ఉత్తరద్వారం ద్వారానే స్వామివారిని దర్శనం చేసుకొని పూజలు చేస్తారు.ఈ సందర్భంగా స్వామివారిని ప్రాతఃకాల పూజ అనంతరం సీతాలక్ష్మణసమేత రామచంద్రస్వామివార్లను పెద్ద గరుడవాహనంపై వేంచేసి భక్తుల జయజయధ్వానాలతో జైశ్రీమన్నారాయణ నినాదాలతో ఉత్తర ద్వారంవైపు తీసుకెళ్లారు.అనంతరం భక్తులు ఉత్తరద్వారంలో స్వామివారికి ప్రత్యేకపూజలు చేశారు.ఉత్తర ద్వారాన్ని ముక్కోటి సందర్భంగా రంగురంగుల పూలతో,మామిడితోరణాలతో చూడచక్కగా అలంకరించారు.ధూప దీపనైవేద్యాల అనంతరంస్వామివారిద్వారం తెరిచిభక్తులకు దర్శనం ఇప్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు,అర్చకులు రాఘవాచార్యులు ,నర్సింహాచారి భక్తులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన

త్రిపురారం,23డిసెంబర్,(ప్రభాతవార్త):

ప్రజాస్వామ్య పునాదికి పారదర్శకమైన ఎన్నికల నిర్వహణపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్రధానోపాధ్యాయులు ఉమ్మిడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాలలో శనివారం సాధారణ ఎన్నికల్లో భాగంగా విద్యార్థులకు మాదిరి ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు నిర్వహణకు అవసరమైన ఓటర్ల జాబితా, ఎన్నికల అధికారుల నియామకం, నామినేషన్ల స్వీకరణ,తుది అభ్యర్థుల జాబితా, గుర్తుల కేటాయింపు, ప్రచారం, పోలింగ్ , తొలి ఫలితాల ప్రకటన ఉపాధ్యాయులు పులిపాటి సత్యనారాయణ, బొమ్మనబోయిన సైదయ్యల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలోని తరగతి గదిలో బోధించే పాఠ్యాంశాలతో పాటు సామాజిక స్పృహ కల్పించే ఇలాంటి అంశాలు వారికి దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య ,అంజయ్య, నరసింహచారి, కొండ లింగయ్య యాదవ్, దశరథ నాయక్, శ్రీనివాస్, శ్రీదేవి, దుర్గామల్లేశ్వరి ,తదితరులు ఉన్నారు.



# ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

దేవరకొండ,23డిసెంబర్,(ప్రభాతవార్త):




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేవరకొండ శాఖనందు రైతు దినోత్సవం సందర్భంగా నల్లగొండ ఏఓ ఓబిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ , దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌విటి అసిస్టెంట్ మేనేజర్ పాండు నాయక్, ఫీల్డ్ ఆఫీసర్స్ ప్రశాంత్, చరణ్‌లు కలిసి శనివారం రైతులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్‌విటి మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతన్న అని , రైతుకు గిట్టుబాటు ధర కలిగించే స్వేచ్ఛ కలిగిన ఉన్నప్పుడే రైతుకు న్యాయం జరుగుతుందని అన్నారు.జై జవాన్, జైకిసాన్ అనే నినాదంతో ముందుకు వెళుతున్న మన భారత దేశానికి రైతన్నకి చేయూతనిచ్చి భరోసా కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్,శ్రీధర్, వెంకట్, మల్లేష్, రాజకుమార్,వెంకన్న, కలమ్మ, చక్రపాణి, రైతులు, ఖాతాదారులు , తదితరులు పాల్గొన్నారు.

# మరియా నికేతన్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు

చండూరు,23డిసెంబర్,(ప్రభాతవార్త):



చండూరు మున్సిపాలిటీలో గల మరియా నికేతన్ పాఠశాలలో శనివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అయితరాజు మల్లేష్‌లు హాజరై క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు ముఖ్య అ కరస్పాండెంట్ బాలశౌరి,ముత్తు, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమారి మాట్లాడుతూ అందరికీ క్రిస్మస్ పండుగ గురించి వివరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలతో , నృత్యాలతో అందరినీ ఆనందింపజేశారు.

# లోక్ అదాలత్ సభ్యుల నియామకం

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త

డిసెంబర్ 30న హుజూర్‌నగర్ కోర్టులో జరగబోయే జాతీయమెగా లోక్‌అదాలత్ సభ్యులను నియమిస్తూ రెండవ అదనపుజిల్లాన్యాయమూర్తి అమరావతిఉత్తర్వులు శనివారం జారీ చేశారు.సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు బెంచ్‌కు ప్రిసైడింగ్ అధికారిగా,సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ సభ్యులుగా,ఎంఎస్.రాఘవరావు,బాణోతు సురేష్‌కుమార్‌లను,జూనియర్ సివిల్‌జడ్జి బెంచ్‌కు ప్రిసైడింగ్ అధికారిగా జూనియర్ సివిల్‌జడ్జి మారుతిప్రసాద్ సభ్యులుగా చనగాని యాదగిరి,కుక్కడపు నర్సింహారావులను నియమించారు.వీరు లోక్‌అదాలత్ కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తారు.

# క్యాట్ రాంకర్ ఉప్పల కౌశికకు అభినందన

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఉప్పల కౌశిక దేశవ్యాప్తంగా ర్వహించిన కామన్ అడ్మిషన్ టెస్ట్( సిఏటి)లో 99.87 పర్సంటైల్ సాధించింది.ఆమె తండ్రి హుజూర్ నగర్ సివిల్ జడ్జి కోర్టులో గవర్నమెంట్ ప్లీడర్‌గా పనిచేస్తున్నారు.క్యాట్‌లో మంచి పర్సంటైల్ పొందిన కౌశికను బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు సాముల రాంరెడ్డి,అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు,ఎలువురు న్యాయవాదులు అభినందించారు.ఈ కార్యక్రమంలో నట్టె సత్యనారాయణ,అంబటి శ్రీనివాసరెడ్డి,చల్లా కృష్ణయ్య,రవి కుమార్,చనగాని యాదగిరి ,రమణారెడ్డి, నఅంజయ్య,ఎ తదితరులున్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు

త్రిపురారం,23డిసెంబర్,(ప్రభాతవార్త):



మార్గశిర ద్వాదశిని పురస్కరించుకుని నిర్వహించుకునే ముక్కోటి(వైకుంఠ) ఏకాదశి వేడుకలను శనివారం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ కోదండరామాలయం, బొర్రాయిపాలెం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో మూలవిరాట్ స్వాములను ఉత్తర ద్వార ప్రవేశం ద్వారా భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు జె. నరేంద్రరాజు , సంజయ్ త్రిపాఠిలు ముక్కోటి ఏకాదశి ప్రాశస్త్యతను వివరిస్తూ, విష్ణుమూర్తి యోగ నిద్రనుండి లేచిన రోజున మూడు కోట్ల దేవతలకు ఉత్తర ద్వార దర్శన ప్రవేశం ప్రసాదించిన విష్ణుమూర్తి ఈ దర్శనం ద్వారా సర్వ పాపహరణ జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, పాడి పంటలు,శాంతి సుఖసౌభాగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ-శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదిమాణ్క్యం బుచ్చిరెడ్డి, అనుముల వెంకటరెడ్డి, పులిజాల విష్ణుకుమార్, ఆదినారాయణ, మట్టయాచారి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని నెమ్మాని గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు కుర్ర సత్యనారాయణ ఇంటిలో షార్ట్ సర్క్యూట్‌తో అతని ఇల్లు పూర్తిగా దగ్ధమైంది.చేనేత వృత్తిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న సత్యనారాయణ ఇంటిలో చేనేత పనికి సంబంధించిన అచ్చులు, నూలు సంబంధిత సామాగ్రి, బియ్యం , కుర్చీలు సహా అన్ని సామాన్లు పూర్తిగా దగ్ధమయి ఎందుకూ పనికిరాకుండా పోయాయి.విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం వెంటనే స్పందించి స్థానిక నాయకులు పైళ్ల నర్సింహ్మా ద్వారా వారికి తన పరామర్శను తెలిపి రూ.10000 ఆర్థిక సహాయాన్ని అందించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.పరామర్శించిన వారిలో ఊయల శ్రవణ్, మల్లేష్, సార్వయ్య, వెంకన్న, శివ, శంకర్, సురేష్, నరేష్, వెంకన్న, భద్రయ్య, కృష్ణారెడ్డి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# వెల వెలబోతున్న క్రీడాప్రాంగణాలు

**దుర్వినియోగమయిన లక్షలాది రూపాయలు**

**స్థల కెటాయింపులో అధికారుల నిర్లక్ష్యం**

**రామన్నపేట, డిసెంబరు23 ప్రభాతవార్త :** గత బిఆరెస్ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో క్రీడల అభివృద్ధికి క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు మండలానికి లక్షలాది రూపాయలు కెటాయించగా నేడు ఆ ప్రాంగణాలు అలంకార ప్రాయ ంగా మారి వెల వెలబోతూ దర్శనమిస్తున్నాయి. మండలంలోని 24గ్రామాలకు తెలంగాణ క్రీడాప్రాంగణాల ఏర్పాటుకు అలాగే క్రీడా సామాగ్రికి, నేమ్ బోర్డులకు నిధులు మంజూరు కావాల్సి ఉండగా కేవలం నేమ్ బోర్డులకు మంజూరయ్యాయని సంబందిత అధికారులు తెలిపారు. ముందుగా ఈ ప్రాంగణాల ఏర్పాటుకు స్థలం కెటాయించడంలో పూర్తి నిర్లక్ష్యం వహించినట్లు స్పష్టంగా కన్పిస్తుంది. ఈ ప్రాంగణాలు ఏర్పాటు చేసిన నాటి నుండి ఇప్పటి వరకు అవి నిరుపయోగంగా ఉండటమే కాకుండా మందుబాబులకు అడ్డాగా మారడంతో క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందుగా తెలంగాణ క్రీడా ప్రాంగణం అనే పేరుతో ఆయా స్థలాల్లో నాటించారు. వీటికి ఒక్కో నేమ్ బోర్డుకు 40వేల రూపాయలను మంజురు చేశారు. కెటాయించిన స్థలాలు కూడా పలు గ్రామాల్లో ఊరికి




దూరంగా క్రీడలకు అనువుగా లేని వాటిని కెటాయించడంతో ఇదే కాకుండా మిగిలిన నిధులు ప్రభుత్వం మంజూరు చేయకుండానే సార్వత్రిక ఎన్నికలు రావడంతో ఎన్నికల బరిలోకి వెళ్ళి ఓటమి పాలవడం, నూతన ప్రభుత్వం ఏర్పాటవ్వడంతో నేడు ఈ ప్రాంగణాల విషయం ఎలా ఉండబోతుందనేది వేచి చూడాల్సిందే.

# పదవులు ఎవరికి శాశ్వతం కాదు : మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి



**పెన్‌పహాడ్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** పదవులు ఎవరికి శాశ్వతం కాదని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ నెమ్మాది బిక్షం అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ అధికారంలో మనం ఎంత రాకముందు పల్లెలు, పట్టణాలు ఎలా ఉన్నాయో బీఆర్ఎస్ హాయంలో ఎంత అభివృద్ధి జరిగిందో అధికారులే సాక్షమని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రతినిదులు పనిచేయాలని, గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులు భవిష్యత్తు తరాలకు చిహ్నంగా నిలబడాలని సూచించారు. గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్నారు. కేసీఆర్ ఏ విధంగా రాష్ట్రం అబివృద్ధి చేయాలని చిత్తశుద్ధితో పనిచేశారో సర్పంచులు, ప్రజాప్రతినిధులు గ్రామాలు, వార్డు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పీటీసీ మామిడి మామిడి అనిత అంజయ్య, వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, తాసిల్దార్ మందడి మహేందర్‌రెడ్డి, ఇంచార్జి ఎంపీడీసీ బాణాల శ్రీనివాస్, సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన బియ్యాన్ని ఆయా పాఠశాలల వద్దనే తూకం వేస్తాం

**ఇంచార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**

**డిండి ఎత్తిపోతల పథకానికి మీరు ఎక్కడ నుంచి తెస్తారో అధికారులు స్పష్టత ఇవ్వాలి**

**దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్**

**సాదాసీదాగా ముగిసిన జిల్లా సర్వసభ్య సమావేశం**




**నల్లగొండ అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** జిల్లాలో మధ్యాహ్న భోజన బియ్యాన్ని ఆయా పాఠశాలల వద్దని తూకం వేసి ఇస్తామని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులు శంకుస్థాపన శిలాఫలకాలలో ప్రజా ప్రతినిధుల పేర్ల నమోదులలో ప్రోటోకాల్ పాటించకుండా తమను అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సర్వసభ్య సమావేశం జెడ్పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సందర్భంగా జెడ్పి చైర్మన్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయించాలని అధికారులను కోరారు. జెడ్పి సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. పౌరసరఫరాల శాఖ పై జరిగిన సమీక్షలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనానికి సరఫరా చేసే బియ్యం బస్తాలలో బస్తాకు రెండు నుంచి మూడు కిలోల తూకం తక్కువ వస్తుందని దీనివల్ల ఏజెన్సీలు నష్టపోతున్నాయని పాఠశాల వద్దనే బియ్యం బస్తాలను తూకం వేసిఇవ్వాలని కోరారు. అలాగే చండూరు జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం మాట్లాడుతూ ఉపాధ్యాయులు మారుమూలప్రాంత పాఠశాలకు వెళ్ళడానికి ఇష్టపడకుంటే రోడ్డు మీద ఉండే పాఠశాలలను ఉంచి మారుమూలప్రాంత పాఠశాలలను తీసియడని ఆదేవన చెందారు. జెడ్పిటిసిఏవీరెడ్డి మాట్లాడుతూ పంచాయితీ రాజ్ రోడ్లు ప్యాకేజిలతో మంజూరు ఇస్తున్నారని అలాకాకుండా ఇండివిజువల్‌గా మంజూరు చేసి త్వరగా నిర్మించాలన్నారు. మునుగోడు ఎంపిపిమాట్లాడుతూ మండల కేంద్రంలో ఒక ప్రైవేట్ పాఠశాలలో డైరక్టరుగా పోలు వేసుకొని కరెంటు తీసుకొని ఏసిలు వాడుతున్నారని అలాగే సిబిఎస్ఈ అనుమతి లేకుండా సిబిఎస్ఈ ఉందని చెప్పి లక్షల రూపాలయ ఫీజులు వసూలు చేస్తున్నారని సమావేశంలో ఆరోపించారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ దిండి ప్రాజెక్టుకు సంబంధించిన పనులను తొందరగా పూర్తి చేయాలని దిండిఎత్తిపోతల పథకానికి ఏప్రాంతం నుండి నీటిని తెస్తారో నీటిపారుదల శాఖ అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. 10 సంవత్సరాల తెలంగాణ పాలనలో విద్యావ్యవస్థ ఆందోళనకరంగా మారిందని సింగిల్ టీచర్ స్కూల్ మూసి వేయడం వలన ఇబ్బంది పడుతున్నారన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ పట్టణంలోని చీమల గడ్డ ప్లైఓవర్,కడపర్తి రోడ్డును, తాటికల్ రోడ్డు నడవడానికి వీలు లేకుండా ఉన్నాయని వాటికి వెంటనే మరమ్మతులు జరపాలని కోరారు. నాగార్జునసాగర్ కుందూరు జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ డిపిఆర్‌ను ఇరిగేషన్ శాఖ అధికారులు తనకి ఇవ్వాలని ప్రాజెక్టు పనులు ఎంతవరకు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా ఎన్నికైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌లను జెడ్పి చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి కలెక్టర్ తదితరులు ఘనంగా సన్మానించారు. అలాగే రైతు దినోత్సవం సందర్భంగా వ్యవసాయం రంగంలో ప్రతిభ కనబరిచిన రైతులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎన్ ప్రేమ్ కరణ్‌రెడ్డి ఆయా మండలాల జెడ్పిటిసిలు ఎంపిపిలు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బైక్, పలు దుకాణాలలో నగదు అపహరణ



**నూతనకల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** పల్సర్ బైక్ తో పాటు పలు దుకాణాలలో నగదును గుర్తుతెలియని దుండగులు అపహరించిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. బాదితులు, స్తానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్‌లో గల ఏ టూ జెడ్ కిరాణా దుకాణం ముందు పార్క్ చేసిన టీఎస్ 26 జీ 7675 నెంబర్ గల పల్సర్ ద్విచక్ర వాహనాన్ని, అనంతుల మహేష్‌కు చెందిన ఏవీఎం మొబైల్ షాపులో గల 60 వేల రూపాయల నగదును, నెంబర్ 1 కిరాణా దుకాణంలో కొంత నగదును, కూరగాయల దుకాణంలో, ఏ 1 కిరాణా దుకాణంలో, మదురమ హాస్పిటల్‌కు చెందిన మెడికల్ షాపులో, శ్రీ వెంకటేశ్వర వైన్ నందు గల పుడ్ కోర్డులో కొంత నగదులను ఆ దుకాణాల షట్టర్లను పగులగొట్టి అపహరించుకెళ్లిట్లు వారు తెలిపారు. పల్సర్ బైక్ యజమాని తాజీద్ బాబా ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సీహెచ్ నరేష్ తెలిపారు. కాగా సంఘటన స్థలాలను క్లూస్ టీం, తుంగ తుర్తి సీఐ బ్రహ్మ మురారి పరిశీలించి పింగర్ ప్రింట్లను సేకరించినట్లు వారు తెలిపారు. ఈ పరిశీలనలో క్లూస్ టీం సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలి

**వాడవానా ఎర్ర జెండా ఎగురవేయాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం**



**చండూరు,23డిసెంబర్,ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు వ్యవస్థాపక దినోత్సవాన్ని డిసెంబర్ 26న మండలలోని అన్ని గ్రామాలలో ఎర్ర జెండాలు ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారంచండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదగోని నరసింహ భవనంలో నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో యాన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో గత పది సంవత్సరాల కెసిఆర్ నియంతృత్వ పరిపాలనకు వ్యతిరేకంగా ప్రజలు వసుగు చెందారని, అందుకు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, నూతన పెన్షన్‌లు వంటి హామీలను వెంటనే అములు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, మండల పార్టీ కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్, మండల కార్యవర్గ సభ్యులు బొడ్డు వెంకటేశ్వర్లు, తిప్పర్తి రాములు, బరిగేల వెంకటేష్, దోటి వెంకన్న, గంటా రమేష్, జెల్లా శ్రీను, సిహెచ్ ఉషయ్య, పల్లె నరసింహ, గడ్డం నవీన్,శివర్ల లింగస్వామి, పల్లె శంకరయ్య, మాధగోని శ్రీశైలం, కాశమల్ల శ్రీను, దోటి యాదయ్య, కొండ్రెడ్డి సాయి , తదిరులు పాల్గొన్నారు.

# సందడిగా క్రిస్మస్ ముందస్తు వేడుకలు

ప్రత్యేక దుస్తుల్లో ఆకట్టుకున్న చిన్నారులు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**చిట్యాల రూరల్, డిసెంబర్ 23, (ప్రభాతవార్త):**

యేసుక్రీస్తు జన్మదినం రోజున క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారని, ప్రేమతత్వమే క్రీస్తు సందేశం అని పాఠశాల కరెస్పాండెంట్ ఆరూరి రాజు, ప్రిన్సిపాల్ వలిగొండ శంకర్ పేర్కొన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని విజయవాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. యేసుక్రీస్తు మేరీమాత, క్రిస్మస్ తాత, శాంతాక్లాజ్, షెపర్డ్,వెజ్, మ్యాన్, దేవదూతల వేషాధారణల్లో చిన్నారులు చేసిన ప్రదర్శనలు అలరించాయి. చిన్నారులు క్రిస్మస్ ప్రాధాన్యత తెలిపేలా ఏర్పాటు చేసి పాక నమూనాతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రేమకు, శాంతికి ప్రతీక క్రిస్మస్ అన్నారు. శాంతిదూత యేసుక్రీస్తు గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ పండుగ నుంచి మనం నేర్చుకోవాల్సిన గుణాలను వివరిస్తూ మనకున్న దాన్ని ఇతరులతో పంచుకోవడం,



ప్రేమ,దయ, క్షమాగుణాన్ని నేర్చుకోవడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఇతరులను గౌరవించడం సాయం చేయడం వంటి మంచి గుణాలను పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు క్రిస్మస్ కేక్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు స్వరూప, వలిగొండ సంగీత, సుజాత, స్రవంతి, మాధవి, సుచిత్ర, ప్రవలిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు దుస్తుల పంపిణీ

**నడిగూడెం, డిసెంబర్ 23 (ప్రభాతవార్త**



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిరుపేదలైన క్రైస్తవులకు ప్రభుత్వం అందజేసిన దుస్తుల పంపిణీ శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు ఫాస్టర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం అను సరించిన విధానాన్ని కొనసాగించడం అభినందనీయమన్నా న్నారు. ప్రతి ఒక్కరు కరుణ, ప్రేమ భావాలతో మెలగాలని క్రీస్తు బోధనలను అను సరించాలని కోరారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, వైస్ ఎంపిపి బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, ఎంపిటిసి గుండు శ్రీనివాస్, తహసీల్దార్ హేమామాలిని, ఆర్ఐ గోపి, కాంగ్రెస్ నాయకులు సుధీర్, నాగరాజు, విజయరామారావు, ఫాస్టర్లు అబ్రహం, ఏసురత్నం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

–కాయితి జంగమ్మ

**చింతపల్లి (ప్రభాతవార్త):**

దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ గెలిచి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చింతపల్లి మండలం, తీదేడు(వెంకటంపేట) గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి గుడి గుట్ట మీద ఆలయంలో స్వామికి 101 కొబ్బరికాయలను కొడతానని మొక్కుకున్న తీదేడు సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి తల్లి కాయితి జంగమ్మ తన కోరిక నెరవేర్చి భారీ మెజారిటీతో బాలు నాయక్‌ను గెలిపించి, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడంతో శనివారం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక



పూజా కార్యక్రమాలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కును తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తీదేడు సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి కవిత, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్ నిర్మల, మర్రి ప్రభాకర్ రావు శ్రీదేవి, కాయితి వెంకట్ రెడ్డి జయమ్మ, మాజీ సర్పంచ్ రావు వెంకటనర్సింహా రావు, ఈడమోని శ్రీనివాస్, గునమోని వెంకటేష్, ఉడుత లింగయ్య, నిమ్మల ఇందిరమ్మ, కాయితి వసంతమ్మ, కాయితి కల్పన, కాయితి యాదమ్మ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలపై అవగాహన

**నడిగూడెం, డిసెంబర్ 23 (ప్రభాతవార్త**



జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో గంజాయి, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు, పిల్లల భద్రతపై పోలీస్ కళాబృందం ద్వారా పాటలతో అవగాహన కల్పించారు. పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ, డయల్ 100, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాలు, టోల్ ఫ్రీ నెంబర్ 1930, సెల్‌ఫోన్‌తో కలిగే అనర్థాలు, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆట, పాటల ద్వారా పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జగన్నాథం, షీ టీమ్స్ ఎస్ఐ పాండునాయక్, కానిస్టేబుల్ సాయిజ్యోతి, సక్రునాయక్, వీరబాబు, ఉపేందర్, మహిళా సాధికారత కార్యక్రమం జిల్లా కోఆర్డినేటర్ చైతన్య, ప్రిన్సిపల్ షరీఫ్, కళా బృందం ఇంచార్జి యల్లయ్య, గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వీటి కాలనీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనం

**నల్లగొండ అర్బన్, డిసెంబర్ 23, (ప్రభాతవార్త):**

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శనివారం పట్టణంలోని వివిధ ఆలయాలలో భక్తులకు ఉత్తరం ద్వారం ద్వారా నారాయణుని దర్శనం కల్పించారు. చతుర్వేదపండితుల సహకారంతో పనిషత్తులు పంచ సూక్తాది వేదమంత్రాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు. తదుపరి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉత్తర ద్వారా దర్శనంకోసం భక్తులకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఆలయ కమిటి ఏర్పాటు చేసింది. కార్యక్రమంలో కౌన్సిలర్ రావిరాల పూజిత వెంకటేశ్వర్లు వేమపల్లి లక్ష్మణరావు, మేడం ప్రభాకర్ నూకల జయపాల్ రెడ్డి, గిరిజ నాగేశ్వర్‌రావు శ్యాంసుందర్ రమేష్ గార్లపాటి వెంకటయ్య, ఇటికాల కృష్ణయ్య, బంటు జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ వర్షిట్ రెడ్డి బండారు ప్రసాద్, భారతి, జ్యోతి, సింధూర పుష్ప, సుమలత తదితరులు పాల్గొన్నారు.





రామాలయంలో భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం...

వైకుంఠ ఏకాదశి సందర్భంగా పురస్కరించుకొని పట్టణంలోని ప్రసిద్ధి చెందిన రామాలయంలో భక్తులకు ఉత్తర ద్వారము ద్వారా నారాయణుని దర్శనం కల్పించారు. మూలవిరాట్‌కు అందంగా అలంకరించిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం కల్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి మెంబర్లు పూజారులు పాల్గొన్నారు.

# యర్కల కిష్టయ్య మృతికి ఎమ్మెల్యే వీరేశం సంతాపం

**కట్టంగూర్,డిసెంబర్ 23,(ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని రాంనగర్‌కు చెందిన యర్కల కిష్టయ్య మృతిచెందడంతో శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సంతాపం వ్యక్తం చేశారు. కిష్టయ్య మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళు లర్పించారు. ఈసందర్భంగా మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి 2 మాద యాదగిరి, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, స్థానిక సర్పంచి చెనగోని సతీష్, కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు చెరుకు యాదగిరి,మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం,నిమ్మల సత్యనారాయణ, కానుగు లింగయ్య, సోమగాని రామకృష్ణగౌడ్,రెడ్డిపల్లి వీరస్వామి,యర్కల శశిధర్,ఐతగోని సైదులు,చెరుకు శ్రీను,యర్కల సత్యనారాయణ,యర్కల వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మరియు ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో స్వరక్ష డే

**కేతేపల్లి, డిసెంబర్ 23,(ప్రభాతవార్త):**

బాలల యొక్క పరిరక్షణకై ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మరియు ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో స్వరక్ష డే ని కొప్పోలు మరియు చెరుకుపల్లి గ్రామంలో కస్తూరిబా విద్యార్థులకు వివరించడం జరిగింది. అలాగే తుంగతుర్తిలోని జెడ్పిహెచ్ఎస్‌లో మరియు గ్రామంలోని మహిళలతో కలిసి ప్రోగ్రామ్‌ని ఏర్పాటు చేయడం జరిగింది దీనిలో భాగంగా ప్రజ్వల సంస్థ వాళ్ళు బాలికలు మరియు మహిళలు ఎంత సన్నిహితంగా ఉన్నా ఎక్కువగా నమ్మవద్దని మాయ మాటలు విని మోసపోవద్దని మరియు అక్రమ రవాణాల గురించి లైగింక వేదింపుల గురించి వారికి అవగాహన కలిగించడం జరిగింది. అలాగే ప్రధానంగా ప్రొజెక్టర్ ద్వారా కూడా వారికి చేయవలసిన అంశాలని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ప్రజల స్వచ్ఛంద సంస్థ వారు మరియు ఐసిడిఎస్ డిపార్ట్‌మెంట్ ద్వారా మండల సూపర్వైజర్లు కళావతి మరియు శారదా రాణి మరియు హెల్త్ డిపార్ట్‌మెంట్ నుండి ఏఎన్ఎం స్కూల్ టీచర్స్ మరియు అంగన్వాడీ టీచర్లు ఆశాలు కిషోర బాలికలు స్కూల్ పిల్లలు గ్రామ మహిళలు పాల్గొనడం జరిగింది.



# ముక్కోటి ఏకాదశికి పోటెత్తిన భక్తులు



మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

ముక్కోటి(వైకుంఠ) ఏకాదశిని పురస్కరించుకొని శనివారం మిర్యాలగూడ మండలంలోని అవంతీపురం గ్రామంలో వేంచేసి ఉన్న కళ్యాణ, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్తరద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదే విధంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త డాక్టర్ శరత్‌బాబు, డాక్టర్ ప్రశాంత్,రాంప్రసాద్, పద్మయ్య, రామకోటేశ్వరరావు, సత్యనారాయణ, శ్రీనివాస్‌రావు, రాంబాబు, నాగయ్య, రామాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా పట్టణంలోని పలు దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.




## హాస్టల్ విద్యార్థులకు చలికి తట్టుకునే రగ్గులు అందించాలి

మిర్యాలగూడ, డిసెంబర్ 23 ప్రభాతవార్త




హాస్టల్లో చదువుకున్న విద్యార్థులకు చలికి తట్టుకునే రగ్గులు ఇవ్వాలని, హాస్టల్ న్యూ అడ్మిషన్ విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, దుప్పట్లు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో సహాయ సాంఘిక సంక్షేమశాఖ అధికారి వెంకటకృష్ణకు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, దుప్పట్లు ఇప్పటి వరకు ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. తక్షణమే ప్రభుత్వం నోట్‌పుస్తకాలు, దుప్పట్లు, రగ్గలను వెంటనే పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్రా సైదానాయక్, జిల్లా కమిటి సభ్యులు జగన్, వీరన్న, మండల కార్యదర్శి మనీనాయక్, నాయకులు శ్రీకాంత్, దత్తు, జగన్, నాగ, పుష్ప, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడిపై రైతాంగం దృష్టి పెట్టాలి - డాక్టర్ ఎం మల్లారెడ్డి

గరిడేపల్లి,డిసెంబర్ 23 ప్రభాతవార్త




ఆయకట్టులో పంటమార్పిడి విధానంపై రైతాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని పాలెం ప్రాంతీయ పరిశోధనకేంద్రానికి చెందిన అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎం.మల్లారెడ్డి అన్నారు. రైతాంగం ఒకే రకమైన పంట కాకుండ వాణిజ్య పంటలను సాగు చేయాలని సూచించారు.రైతులందరు ఒకే పంటపై ఆధారపడకుండ వివిధ రకాలైన వా ణిజ్య పంటలను సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందవచ్చన్నారు. వ్యవసాయంలో సమగ్ర వ్యవసాయ విధానం పాటించినట్లయితే నాణ్యమైన దిగుబడులు రావటమే కాకుండ అధిక ఆదా యాని్న పొందవచ్చన్నారు.హానికరమైన పురుగు మందులను తక్కువ గా పిచికారి చేసినట్లయితే పర్యావరణంలోని మిత్రపురుగులను కాపాడుకోవచ్చన్నారు. కెవికె ఇంచార్జ్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డి.నరేష్ రైతులకోసం కెవికెలో చేపట్టే వివిధ కార్యక్రమాలపై ప్రత్తిలో ఇటీవల నూతన విధానమైన అధిక సాంద్రత పద్ధతిపై తద్వార రైతులకు కలిగే లాభాలను ఆయన వివరించారు. ఐసిఏఆర్ కోయంబత్తూర్‌కు చెందిన డాక్టర్ ఎస్.ఉషారాణి అధిక సాంద్రత వల్ల రైతులకు కలిగే లాభాలను వివరించారు.మొదట రైతులు, వివిధ కంపెనీలు వారు ఏర్పాటు చేసిన వివిధ రకాలైన వ్యవసాయ ప్రదర్శన స్టాల్స్‌ను శాస్త్రవేత్తలు, రైతులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఏఐఆర్‌డి కెవికె సెక్రటరీ ఎం.స్నేహలత, ప్రిన్స్ పల్ సైంటిస్టు, వీడ్ సైన్స్ పిజెటిఎస్ఏయు డాక్టర్ పద్మజ, కంపసాగర్‌కు చెందిన కెవికె శాస్త్రవేత్త డాక్టర్ వి.శ్రీధర్ , సెరికల్చర్ ఏడి వీరకుమార్, గడ్డిపల్లి కెవికె శా స్త్రవేత్తలు సిఎచ్ నరేష్, డి.ఆదర్శ్, ఏ.కిరణ్, డాక్టర్ మాధూరి, ఎన్.సుగంధి, ప్రోగ్రామ్‌అసిస్టెంట్ నరేష్, శంకర్‌రావు, మనోహర్‌రావు, శివశంకర్, గోగిరెడ్డి,రాశి సీడ్స్ కంపెనీ రీజినల్ మేనేజర్ ప్రదీప్‌కుమార్‌తో పాటు వివిధ కంపెనీల అధికారులు, రైతులు, మల్లారెడ్డి యూనివర్సిటీ, లయోలా అకాడమీకి చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

మిర్యాలగూడ, డిసెంబర్ 23 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణం హౌసింగ్‌బోర్డులోని చైతన్య పాఠశాల(ఇంగ్లీష్‌మీడియం)లో శనివారం ఫుడ్‌ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఫుడ్‌ఫెస్టివల్‌లో ఉత్సాహంతో వివిధ రకాల వంటకాలతో మైమరిపించారు. ఫెస్టివల్‌లో నాలుగు విభాగాలు నిర్వహించగా మొదటి వెజ్, రెండవది నాన్‌వెజ్, మూడవది స్వీట్స్ పలు రకాలైన ఐట్స్‌ను విద్యార్థులు తయారు చేశారు. ఉత్తమ వంటకాలకు ఎంపికైన వారికి పాఠశాల కరస్పాండెంట్ నర్సి రెడ్డి, ప్రిన్సిపల్ జయంతిలు చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండేలా వారిలో సృజనాత్మకత వెలికి తీయడంలో మా పాఠశాల అన్ని విధాలుగా ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదెర్ల శ్రీనివాసరెడ్డిని పరామర్శించిన మంత్రులు

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆదెర్ల శ్రీనివాసరెడ్డిని పౌరసరఫరాలు,నీటిపారుదలశాఖమంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రెవిన్యూ, గృహనిర్మా ణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు శనివారం ఆయన నివాసంలో పరామర్శించారు.ఇటీవల ఆదెర్ల శ్రీనివాసరెడ్డి మాతృమూర్తి ఆదెర్ల సీతారావమ్మ స్వర్గస్తులు కావడంతో మంత్రులు ఆయనను పరామర్శించి ఆయన మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలువేసి తమ ప్రగాఢసానుభూతిని తెలిపారు.

## మంత్రి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరిన 18వ వార్డు కౌన్సిలర్

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణ మున్సిపాల్టీ 18వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ కుంట ఉపేంద్రసైదులు శనివారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో పౌరసరఫరాలు,నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా మంత్రి ఆమెకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఆమెతోపాటు భర్త,మాజీ గ్రంధాలయ చైర్మన్ కుంటసైదులు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,సాముల శివారెడ్డి,కౌన్సిలర్లు వీర్లపాటి గాయత్రిభాస్కర్,కోతి సంపత్‌రెడ్డి,కస్తాల్రశ్రావణ్,వెలిదండ వీరారెడ్డి,రాజునాయక్,కారింగుల పద్మ వెంకటేశ్వర్లు,యరగాని గురవయ్య,కొమ్ము శ్రీనివాస్,ఒరుగంటి నాగేశ్వరరావు,అమరబోయిన సతీష్,నాయ కులు జక్కుల మల్లయ్య,ఎంపిపి గూడెపు శ్రీనివాస్,కుక్కడపు మహేష్‌గౌడ్ తదితరులుపాల్గొన్నారు.

## ఉత్తమ్‌కు వీరఖడ్గం బహుకరించి సన్మానించిన మన్సూర్ అలీ

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త



రాష్ట్ర పౌరసరఫరాలు,నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కాం గ్రెస్‌పార్టీ సీనియర్ మైనార్టీసెల్ నాయకులు మన్సూర్ అలీ శాలువాతో సత్కరించి వీరఖడ్గం బహుకరించి అభినందనలు తెలిపారు.అలాగే హుజూర్‌నగర్ నియోజకవర్గానికి గృహ నిర్మాణ,రెవిన్యూశాఖ మంత్రిగా పదవి చేపట్టి తొలిసారిగా హుజూర్‌నగర్‌కు వచ్చిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె.సైదాపిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్,కౌన్సిలర్ యరగాని గురవయ్యగౌడ్,వల్లపుదాసు కృష్ణ,ఐల వెంకన్నగౌడ్,పులిచింతలవెంకటరెడ్డి,సత్యం,బాబా,సన్నిధి వెంకటేశ్వర్లు,ఆదినారాయణ, బ్రహ్మం,శ్రీనివాస్,కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

తుంగతుర్తి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం చిన్నారం గ్రామంలో ఇటీవల మరణించిన మరికంటి జనార్ధన్ తండ్రి వెంకటరాములు గ్రామం అన్నారం మండలం తుంగతుర్తి జిల్లా సూర్యాపేట ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఇటీవల హైదరాబాద్‌లో దురదృష్టవశాత్తు మరణించడం జరిగింది. ఈ రోజు వారి మిత్ర బృందం అందరూ కలిసి సుమారు రూ.40వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రాబోయే రోజులలో ధైర్యంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. వారి పిల్లల భవిష్యత్తు కోసం ఎల్లవేళలా ఈ మిత్రబృందం ఆదుకుంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాతాకుల భాస్కర్, ప్రవీణ్, మంద సుదర్శన్, వడ్డే సుదర్శన్, తడకమళ్ల రమేష్, నరాల నాగరాజు, పనికిరా కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షులుగా ప్రభాకర్‌రెడ్డి

గరిడేపల్లి,డిసెంబర్ 23 ప్రభాతవార్త



మండల టిఎస్‌యుటిఎఫ్ శాఖ నూతన కమిటిని శనివారం ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి జిల్లా కార్యదర్శి రణబోద రవీందర్ తెలిపారు. మండల శాఖ నూతన అధ్యక్షులుగా రణబోతు ప్రభా కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎల క సైదిరెడ్డి, ఉపాధ్యక్షులుగా నాగార్జున, రామలింగాచారి, వెన్న శైలజ ,కోశాధికారిగా భూసా వెంకటేశ్వర్లును ఏకగ్రీ వంగా ఎన్నుక న్నట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి దామోదర్, సంఘం సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, బాలసైదిరెడ్డి, రాంబా బు,రా మస్వా మి,వెంకటేశ్వర్లు, సైదులు, నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, రవీందర్‌నాయక్, బాలుదాక్యా, వీరస్వామి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

*వేములపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*




నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలుపొందానని అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మిర్యాలగూడ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం వేములపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి పుట్టల సునీత అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమీక్ష సమావేశానికి ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా అధికారులు తమ విధుల పట్ల దృష్టి సారించి అకింత భావంతో పనిచేసి ప్రజల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యాన్ని విడనాడాలన్నారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో తాగు నీరు, రోడ్లు, మురుగునీటి కాలువలు, వీధి దీపాల సమస్యలు తలెత్తకుండా ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా చూడాలన్నారు. సభలో మిషన్ భగీరథ నీటి సప్లై పనులు అసంపూర్తిగా ఉన్నాయని ఎంపిటిసి శ్రీరాంరెడ్డి అధికారులపై అగ్రహం వ్యక్తం చేశ్శారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు చెందిన నివేదికనలు చదివి వినిపించారు. గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు ఘన సన్మానం: మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచ్‌ల పదవికాలం జనవరి 31 నాటికి ముగుస్తుండటంతో చివరి జనరల్ బాడీ కావడంతో సమావేశంలో పాల్గొన్న గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, పూలమాలతో శాలువాలతో ఎంపిటిసిలను అధికారులు పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రజా సేవలో నిమగ్నమైన సర్పంచ్‌లు తమశక్తి వంచన లేకుండా గ్రామాల అభివృద్ధికి పాటుపడ్డారని కొనియాడారు. అనంతరం ఎంపిపి, వైస్ ఎంపిపిలతో కలిసి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులను సన్మానించారు.




## క్రైస్తవులకు క్రిస్టమస్ కానుకల పంపిణీ

*మాడ్గులపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*



తెలంగాణ అన్ని మతాల ప్రజలు పండుగలను ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం పేద క్రైస్తవులకు క్రిస్టమస్ కానుకగా దుస్తులను పంపిణీ చేస్తుందని మాడ్గులపల్లి ఎంపిపి పోకల శ్రీవిద్యరాజు, మండల తహశీల్దార్ షేక్ జమీరుద్దిన్‌లు అన్నారు. మండలంలోని కుక్కడం గ్రామంలోని చర్చిలో క్రిస్మస్ పండుగా సందర్భంగా ప్రభుత్వం అందించిన క్రిస్మస్ కానుకలను పేద క్రైస్తవులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దండ జితేందర్‌రెడ్డి, స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి, ఎంపిటిసి బుట్ట రాధ, పిఎసిఎస్ డైరెక్టర్ బట్టు మాదవరెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి పుట్ట పద్మకృపయ్య, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

*మోతె, డిసెంబర్ 23, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని అప్పన్నగూడెం గ్రామంలో నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఎక్స్ ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిధుల నుండి అప్పన్నగూడెం గ్రామంలో 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్ పనులను శనివారం ప్రారంభించారు. ఎంపీ నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, జెడ్‌పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు తెలిపారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సీసీ రోడ్డుకు ఐదు లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జానకిరాములు, సుధాకర్‌రెడ్డి, సంజీవ్, వెంకట్‌రెడ్డి, శ్రీను, సైదులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్యంలో గ్రామాల సమస్యలు

*పెన్‌పహాడ్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ నెమ్మాది బిక్షం అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వివిధ గ్రామాల సమస్యలు సభ దృష్టికి వచ్చాయి. అనంతరం ఎంపీటీసీ రేవతి మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సమస్యల తీర్చడం కోసం ఎస్సీ కాలనీలో గుంతలు తవ్వి పైపులు ఏర్పాటు చేయకుండా ఉండటంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని సభ దృష్టికి తీసుకురాగా అధికారులు వెంటనే పరిష్కారానికి చొరవ చూపాలని ఎంపీపీ తెలిపారు. లింగాల సర్పంచ్ మామిడి వెంకన్న మాట్లాడుతూ గ్రామంలో స్కీమ్ బోర్లా వద్ద నాణ్యమైన విద్యుత్ తీగల్ ఏర్పాటు చేయకపోవడంతో మోటార్లు కాలిపోతున్నాయని సభ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యపై సంబంధిత ఏఈ సమాధానం ఇస్తూ ఈ సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. మాచారం ఎంపీటీసీ నాగు నాయక్ మాట్లాడుతూ నిధులు తనకు సమాచారం ఇవ్వకుండానే సర్పంచ్ ఇష్టరీతిగా పనులు చేశారని ఇవేవీ చూడకుండానే ఆర్డబ్ల్యూఎస్ఏఈ, పీఆర్ఏఈలు ఎంబిలు మీద సంతకాలు పెడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి ఇలాగే ఇంకా కొన్ని గ్రామాల్లో సమస్యలను సభ దృష్టికి రాగా వాటి పరిష్కరానికి కృషి చేయాలని ఎంపీపీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య, వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, పీసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, నాతల జానికిరాంరెడ్డి, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, తాసిల్దార్ మందడి మహేందర్‌రెడ్డి, ఎంపీఓ నరేష్, ఏఓ కృష్ణ సందీప్, వివిధ శాఖల ఏఈలు గోపినాయక్, లింగయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కొన్నె శ్రీను మృతి కుటుంబానికి తీరనిలోటు

*పెన్‌పహాడ్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:*



కొన్నె శ్రీను మృతి కుటుంబానికి తీరని లోటని మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట ఇంచార్జి రామిరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొన్నె శ్రీను అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు తూముల సురేస్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు గజ్జెల సైదిరెడ్డి, మాజీ సర్పంచ్ జానిమియా కొన్నె జానయ్య, నీలకంఠం, జానకిరాములు, జానకిరాంరెడ్డి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

*ఆలేరు, డిసెంబర్ 23 , ప్రభాతవార్త:*



ఆలేరు మండల కేంద్రం కొల్లూరు గ్రామానికి చెందిన గ్యాదపాక యాదగిరి, మహమ్మద్ బీజాన్ని, శుభరాత్రి ఎల్లమ్మ, ఇటీవల చెందిన విషయాన్ని తెలుసుకొని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శిగా జనగాం ఉపేందర్‌రెడ్డి సహకారంతో శనివారం రోజున మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అద్యక్షులు జనగాం శ్రీపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లలమరి శంకరయ్య, గాజుల లావణ్య వెంకటేస్, కోటగిరి, దశరథ, చందు, శ్రీను, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పొలం పనుల్లో ఎమ్మెల్యే సామేలు

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేలు తన వ్యవసాయ పొలం పనుల్లో నిమగ్నమయ్యారు. శనివారం అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలోని పొలంలో వరి సాగు పనుల్లో పాల్గొన్నారు. పొద్దున్నే పొలంలోకి ఎడ్లబండిపై నారు జారవేశారు. అనంతరం పొలంలో నారు పంచి వేశారు. ప్రజాప్రతినిధిగా తన నియోజకవర్గ బాధ్యతను చూసుకుంటూనే, తన పొలంలోని వ్యవసాయానికి కొంత సమయం కేటాయిస్తున్నారు.

## జామియా మాజిద్‌కు అభివృద్ధి చేస్తాం

*ఆలేరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త:*



జామియా మాజిద్‌కు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని జామియా ఇంటిజ్ మియా సంఘం అధ్యక్షులు ఎండీ అజ్మాత్ పాషా అన్నారు. శుక్రవారం రోజున జామియా మాజిద్ ఆవరణంలో ముస్లిం మైనార్టి నాయకులు సమావేశంలో నూతన కమిటీలుగా నూతన అధ్యక్షులుగా ఎండీ అజ్మాత్ పాష, ఉపాధ్యక్షులుగా బద్రుద్దీన్, మహమ్మద్ ఫాష, జనరల్ సెక్రటరీగా ఎండి రఫీ, కోశాదికారిగా చంద్ ఫాష, ఎండీ మస్సుద్ ఎండీ ఖలీద్, ఎండీ నజీర్, ఎండి సాహిద్, సలహాదారులుగా ఎండి సలీం, ఎండీ మహమ్మద్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన వారందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు ఎంఏ ఏజాజ్, మాజీ ఎంపీటీసీ జైన్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎండీ బాబా తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కింద పడి ఒకరి మృతి

*పెన్‌పహాడ్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:*



ట్రాక్టర్‌తో పొలందున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ తిరగబడడంతో ట్రాక్టర్ కిం ద వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ధర్మాపురం గ్రామ ఆవాసం గంగ్లితండ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్తానికులు తెలి పిన వివరాల ప్రకారం గ్రామా నికి చెందిన మాలోతు కురవ(35) పొలం లో దుక్కి దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ తిరగబడి కురువ ట్రాక్టర్ కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి బార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# రాజాపేటలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం ముక్కోటి ఏకాదవి పర్వదిన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహించగా ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఉదయం 6:42 నిమిషములకు ఉత్తర ద్వారం గుండా పుణ్య దంపతులు భక్తులు మంగళహారతులతో ఆలయంలోకి ప్రవేశించి దేవత మూర్తుల దర్శనం చేసుకున్నారు. అనంతరం అభిషేకాలు అష్టోత్తర పూజలు గోత్రనామార్చనలతో కార్యక్రమం సాగింది. ఆలయంలోని దేవతామూర్తుల దర్శనమనంతరం తీర్థ ప్రసాద వితరణ వేద ఆశీర్వచనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట పట్టణ కేంద్రంలోని భక్తులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రసాద దాత నంగునూరు సత్యనారాయణ జగదాంబ దంపతుల కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముక్కోటి ఏకాదశి పర్వదిన విశిష్టతను ఉత్తర ద్వారా దర్శనం దేవత మూర్తుల దర్శనం ప్రాశస్త్యాన్ని ఆలయ అర్చకులు వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అత్యంత మహిహగల అతి పురాతన కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ముక్కోటి ఏకాదశి పండుగలో పాల్గొనడం భక్తులు అదృష్టంగా భావించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని దేవతామూర్తులను పరిసర ప్రాంతాలను పూలమాలలు పచ్చని తోరణాలతో అందంగా ప్రత్యేకంగా అలంకరించారు. గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించడంతో పాటు భక్తుల సంఖ్య ఎక్కువ రావడం పట్ల కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. శ్రీ స్వామివారి జయ జయ ద్వానాల ప్రాంతమంతా మార్మోగింది. నంగునూరు రాజు, మార్త జగదీశ్వర్, సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, బీర్రు సుదర్శన్, రాపోలు రామచంద్రారెడ్డి, పెద్ది సంతోష్ కుమార్, బెజగం చంద్రశేఖర్, సట్టు తిరుమలేశ, నమిల కేదారి, నాళ్ల శేఖర్, పుల్లంగారి సిద్దయ్య, జడల ప్రవీణ్ కుమార్, గంగిశెట్టి రాజు సంతోష్, బిజిగం సత్యనారాయణ, ఆడేపు రాజు, ఆడేపు రమాదేవి, బుడుమ సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం నాగభూషణం, బీర్రు శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఇమ్మడి శ్రీనివాసులు, పుల్లూరు శ్రీనివాసులు, దాచేపల్లి శ్రీనివాసులు, నంగునూరు సోమయ్య, బుడుమ నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో అత్యంత భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ, నగర సంకీర్తన



వైకుంఠ ఏకాదశి విశేషమైన రోజు సందర్భంగా శనివారం మండల కేంద్రమైన రాజాపేటలో పల్లకి సేవ నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే అత్యంత మహిమగల శ్రీ రామకృష్ణ సాయి మందిరం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మొదట పూజలు నిర్వహించగా శ్రీరామచంద్రుని పల్లకిలో అధిష్టింపజేసి గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా నిర్వహించారు. శ్రీరామ నామ జపంతో కార్యక్రమం సాగింది. మహిళలు, దంపతులు, భక్తులు ఉత్సాహంగా సంతోషంగా పాల్గొని పల్లకిని మోసి జన్మదినంగా భావించారు. గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చక స్వాములు మఠంల సత్యనారాయణ దాస్, మఠంల రామేశ్వర్ దాస్, మహంత్‌లు స్వాగతం పలికి భక్తులకు తీర్థ ప్రసాదలను అందజేసి ఆశీర్వదించారు. మార్మోగింది. నంగునూరు రాజు, మార్త జగదీశ్వర్, సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, బీర్రు సుదర్శన్, రాపోలు రామచంద్రారెడ్డి, పెద్ది సంతోష్ కుమార్, బెజగం చంద్రశేఖర్, సట్టు తిరుమలేశ, నమిల కేదారి, నాళ్ల శేఖర్, పుల్లంగారి సిద్దయ్య, జడల ప్రవీణ్ కుమార్, గంగిశెట్టి రాజు సంతోష్, బిజిగం సత్యనారాయణ, ఆడేపు రాజు, ఆడేపు రమాదేవి, బుడుమ సత్యనారాయణ, ఉప్పల ఎణివాసులు, బెజుగం నాగభూషణం, బీర్రు శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఇమ్మడి శ్రీనివాసులు, పుల్లూరు శ్రీనివాసులు, దాచేపల్లి శ్రీనివాసులు, నంగునూరు సోమయ్య, బుడుమ నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో గీతా జయంతి ఉత్సవాలు

**రాజాపేట ప్రభాతవార్త:**





మండల కేంద్రమైన రాజాపేటలో శనివారం గీతా జయంతి ఉత్సవాలు జరిగాయి. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మూడవ విడత 17వ సారి ఈ కార్యక్రమాలను రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్ర రెడ్డి నిర్వహించారు. శ్రీ కృష్ణ భగవానుడి ప్రతిష్ట మూర్తికి పంచామృత అభిషేకాలు, అష్టోత్తర పూజలు, నూతన వస్త్ర అంకరణ కార్యక్రమాలను ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంత్రోచ్చారణలతో నిర్వహించారు. బీర్రు సుదర్శన్ బల్ల దామోదర్ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. మహా నైవేద్యం అందించి భక్తులకు వేద ఆశీర్వచనము అనంతరం తీర్థ ప్రసాదం అందజేశారు. మంగళహారతులతో శ్రీ స్వామివారిని కొలిచి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, దంపతులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చే ఏడాది 18వ సారి మరింత గొప్పగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు రాపోలు రామచంద్రరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలు ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. మార్మోగింది. నంగునూరు రాజు, మార్త జగదీశ్వర్, సర్పంచ్ ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, బీర్రు సుదర్శన్, రాపోలు రామచంద్రారెడ్డి, పెద్ది సంతోష్ కుమార్, బెజగం చంద్రశేఖర్, సట్టు తిరుమలేశ, నమిల కేదారి, నాళ్ల శేఖర్, బిజిగం సత్యనారాయణ, ఆడేపు రాజు, ఆడేపు రమాదేవి, బుడుమ సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం నాగభూషణం, బీర్రు శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఇమ్మడి శ్రీనివాసులు, పుల్లూరు శ్రీనివాసులు, దాచేపల్లి శ్రీనివాసులు, నంగునూరు సోమయ్య, బుడుమ నిశాంత్, ఫోటో స్టూడియో సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# విజ్ఞాన విహారయాత్రకు బయలుదేరిన కొండాపూర్ విద్యార్థులు

**తుర్కపల్లి, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని ఎంపీ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శనివారం విజ్ఞాన విహార యాత్రలకు నాగార్జునసాగర్ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా హెచ్ఎం కచ్చిగల్ల మల్లేశం మాట్లాడుతూ.. విజ్ఞాన విహారయాత్రలతో విద్యార్థుల్లో ఉల్లాసంతో పాటు విజ్ఞానాన్ని కూడా పొందుతారని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు ఇలాంటి విజ్ఞాన యాత్రలు చూపించడం వల్ల భవిష్యత్తులో విజ్ఞానం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహారావు, సరిత, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయాన్ని దర్శించుకున్న సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు

**రాజాపేట ప్రభాతవార్త:**




రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత రిటైర్డ్ ఎంఈఓ, సీనియర్ సిటిజన్ ఫోరం రాజాపేట మండల శాఖ అధ్యక్షులు బల్ల దామోదర్ శనివారం రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విరాళ మందచేసి దాతృత్వం చాటుకున్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ బల్ల దామోదర్ దంపతులకు వేద ఆశీర్వచనమంద చేసి సత్కరించారు. పలువురు సోషల్ మీడియా ద్వారా నేరుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కారు, బైక్ ఢీ,వ్యక్తి మృతి

**మఠంపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త**

కారు,టివిఎస్ ఎక్స్ఎల్ ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మఠంపల్లి మండలంలోని చౌటపల్లి వద్ద చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం 1గంట సమయంలో అనంతగిరి మండలం రంగయ్యగూడెం గ్రామానికి చెందిన షేక్ సైదులు(45) అతని భార్య షేక్ హుస్సేన్‌బి ఇరువురు టివిఎస్ ఎక్స్ఎల్‌బండిపై హుజూర్‌నగర్‌వైపు వెళుతుండగా అదే సమయంలో చిలుకూరు గ్రామానికి చెందిన కాంపాటి గురవయ్య అనే వ్యక్తి తన ఆల్టోఆకారులో హుజూర్‌నగర్‌వైపు నుండి మఠంపల్లి వస్తుండగా అతివేగంగా టివిఎస్‌ఎక్స్ఎల్‌ను ఢీ కొట్టడంతో వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు బలమైన గాయాలు కావడంతో హుజూర్‌నగర్‌ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా షేక్ సైదులు చికిత్సపొందుతూ మృతి చెందాడు.అతని భార్యకు చికిత్స అందిస్తున్నారు.మృతుని తమ్ముడు షేక్ బడేసాబ్ ఫిర్యాదుమేరకు మఠంపల్లి ఎస్ఐ బాలకృష్ణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా శివపార్వతుల,లక్ష్మివెంకటేశ్వర్లు రధోత్సవం

మేళ్ళచెరువు డిసెంబర్ 23 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదాభూనీళా వెంకటేశ ్వరసా ్వమిఆలయంలో,శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో,శ్రీనగర్ కాలనీలో వేం చేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి,వైకుంఠ ఏకాదశి ఉత్స వ కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ఆచారం ప్రకారం గ్రామపురవీధుల్లో శివపార్వతులరథం,లక్ష్మివెంకటేశ్వరులరథం,రెండు రథాలతో రథోత్స వం,గ్రా మోత్స వం,భజనకోలాటములతో,మేళతాళములతో పురవీధుల్లో ఊరేగింపు ఉత్స వకార్య క్రమాలు అంగరంగ వైభవంగా జరిగా యి.వేలాదిమంది భక్తులు భక్తిశ్రద్ధలతో శ్రీవెంకటేశ్వరస్వామి వారిని,అమ్మవార్లనుఉత్తరద్వారదర్శనం చేసకున్నా రు.తిరుప్పావైప ాశురపఠనములు,( పవచనము లు,అభి షకములు,కుంక ుమార్చనలు,సప్తప ారతులు,గుడిసే వలు కన్నులపండువగా జరిగాయి.ఈ కార్య క్రమాల్లో పందిళ్లపల్లి శంకరరెడ్డి,గుజు ్జల కొండా రెడ్డి,సుదర్శనం ప్రసాదాాచార్యులు,మోహనకృష్ణమాచారు ్యలు, యాతవాకిళ్ల



భానుకిరణ్‌శర్మ,నరగిరినాధునిరాఘవ ాచార్యు వెంక ీటప్ర సాదా చార్యులు,చెట్లూ రి వాసుదే వాచారు ్యలు,కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ ,శివవిష్ణు వర్ధనశర్మ,శివధనుంజయశర్మ,సురేందర్‌శర్మ,సుధాకర్‌శర్మ,కూన్‌రెడ్డి కొండా రెడ్డి,లంకెల నర్సిం హారెడ్డి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బలగం నటుడు కర్తానందంకు సన్మానం

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త

నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నో బ్యాగ్‌డే సందర్భంగా శనివారం సినీ నటుడు బలగం సినిమాతో విశేష గుర్తింపు పొందిన గరిడేపల్లి మం డలం కుతుబ్‌షాపురం గ్రామానికి చెందిన గడమల్ల కర్తానందంను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన కర్తానందం కళలపట్ల ఆసక్తితో స్వయంకృషితో నటనలో పట్టుసాధించి నేడు సినీ,టివి జబర్దస్త్ ప్రోగ్రాం కళాకారుడిగా రాణిస్తూ గుర్తింపు సాధించడం ఈప్రాంత కళాకారులకు గర్వకారణమన్నారు.కర్తానందం మాట్లాడుతూ పేదరికంగా మగ్గిన తాను కళను ఉపాధిగా చేసుకొని జీవిస్తున్నానని పిల్లలను సైతం చదివించుకోగలిగానని బలగం సినిమాతో గుర్తింపు తెచ్చుకొని ప్రస్తుతం మంచి స్థితికి చేరానని,కళల పట్ల విద్యార్థినీ విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని,చదువుల్లో రాణిస్తూ ఉన్నతస్థితికి చేరుకోవాలని కోరారు.ఈ




సందర్భంగా వేదికపై బలగం సినిమా డైలాగులను వినిపించి విద్యార్థులను,ఉపాధ్యాయులను ఆకట్టుకోగా విద్యార్థులు సైతం అదే డైలాగ్‌లు చెప్పి కర్తానందంను మురిపించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి,సైదులు,ప్రభాకర్‌రెడ్డి,మాధవి,నరసింహారావు,భవాని,రవి,కల్పన,స రస్వతి తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ నూతన కార్యవర్గం

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త

నేరేడుచర్లలో టిఎస్‌యుటిఎఫ్ నేరేడుచర్ల,పాలకీడు,గరిడేపల్లి మండలాల శాఖల మహాసభలను నిర్వహించారు.ఈ సమావేశంలో నేరేడు చర్ల మండల టిఎస్ యుటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా వై.కృష్ణయ్య,ఉపాధ్యక్షులుగా ఎ.వెంక ీటేశ్వర్లు, ఉపాధ్యక్షురాలిగా ఎం.మా ధవి,ప్రధాన కార్యదర్శిగా ఎం. అక్కయ్యబాబు,కోశాధికారిగా ఎం.య ాదగిరిలను ఎన్నుకున్నారు.ఈ మహాసభలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్,జిల్లా కార్యదర్శులు ఆం ి.దామో దర్,ఆర్. రవీందర్‌రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ ఎన్.సాంబయ్య,జిల్లా కమిటి మెంబర్ బి.సై దులునాయక్,గెజిటెడ్ ీ్రనోపా ధా ్యయుల ఎల్.శ్రీ నివాసరావు,సీనియర్ నాయకులు రామసా ్వమి,నాగండ్ల నరసింవ




ాారావు,నేరే డుచర్ల, పాలకీడు,గరిడేపల్లి మండలాల శాఖల అధ్యక్షులు,ప్రధాన కార్యదర ్శలు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైష్ణవాలయాల్లో పోటెత్తిన భక్తులు

## ఉత్తరద్వారదర్శనం చేసుకున్న భక్తులు

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశి సందర్భంగా నేరేడుచర్ల పట్టణం,మండలంలో వైష్ణవాలయాలు భక్తులతో పోటెత్తాయి.తెల్లవారుజామునుండే భక్తులు స్నానాలుచేసి ఆలయాల్లో బారులుతీరి దర్శనం చేసుకున ్నారు.వై ష్ణవాలయాలల్లో భక్తులకు ఉత్తరద్వారం ద్వారా దర్శనం కలి ్పంచా ు.నేరేడుచర్లలోని శ్రీదేవి భూదేవిసమేతవెంకటేశ్వరస్వామి ఆలయ ుంలో,దిర్శించర్లలోని శ్రీకోదండరామాలయంలో ఆలయపూజారులు





ఇరువంటి శ్రీనివాసశాస్త్రి,అన్నంబొట్ల ఫణికుమారాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,ప్రతే ్యక పూజాకార్య క్రమాలు నిర్వహించారు.ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయాలు భక్తులతో కిట కిటలాడాయి.ఆలయ కమిటి చైర్మన్ పాల్వాయి రమేష్,తాళ్లూరి లక్ష్మి ్మనారాయణలు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.పూజా కార్యక్రమాల్లో వాసవి వనితాక్లబ ిల అధ్యక్షులు కొత్త లక్ష ్మణ్,వీరవల్లి శ్రీలతాకోటేశ్వరరావు,గుండా సత్యనారాయణ,మాశెట్టి సైదయ్య,జ గన్,సురేష్,మాశెట్టి మోహన్,పొలిశెట్టి శ్రీనివాస్,రమేష్,బెల్లంకొండ శేఖర్,చెన్నబోయిన నవీన్,దేవరశెట్టి నాగేశ్వరరావు,గెల్లి యోగానందం,గెల్లి లక్ష్మినరసింహారావు,జూలూరు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మై హోంగనులకు మూడు ఉత్తమ అవార్డులు

మేళ్ళచెరువు డిసెంబర్ 23 ప్రభాతవార్త



గనులు,పర్యావరణ,ఖనిజసంరక్షణ,రాష్ట్రస్థాయి ముగింపు మాసోత్స వాల కార్య క్రమం శనివారం పెన్నాసిమెంట్ సౌజన్యంతో మిర్యాలగూడలో నిర్వహించారు.ఇట్టి రా ష్ట్రస్థాయి సదస్సులో గనుల పర్యావరణశాఖ నుంచి మైహోం చౌటపల్లి గనులకు,వేపలమాదారం గనులకు,మేళ్లచెరువు గనులకు కేంద్ర,రా ష్ట్రప్రభుత్వాల నియమనిబంధనలను నూటికినూరు శాతం పాటిస్తూ గనుల పర్యావరణ సంరక్షణ నిర్వహిస్తున్నందుకు మూడు ఉత్తమ అవార్డులు దకా ్కయి.ఇటి ట అవార్డులను డైరెక్టర్ జనరల్ ప్రభాత్‌కుమార్,డిప్యూటి డైరెక్టర్ జనరల్ భూషణ్‌ప్రసాద్‌సింగ్ చేతులమీదుగా ప్లాంట్ హెడ్ శ్రీనివాసర్భావు అందుకున్నారు.ఈ సందర్భంగా పరిశ్రమలోని ఉద్యోగు లందరికీ, కార్మికులందరికీ స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్య క్రమాల్లో మైన్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు,డాక్టర్ నాగేశ్వరరావు,అప్పలరాజుతోపాటు వివిధ విభాగాల అధికారులు,కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మేళ్ళచెరువు డిసెంబర్ 23 ప్రభాతవార్త




స్థానిక ఐడియల్ ఉన్నతపాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేశారు.ఉత్సా హభరితంగా కన్ను లపండువగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో పాఠశాల అధినేత సముద్రాల రమణకుమార్‌తోపాటు ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు గేటు విరాళం

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త



నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎం.జె.ఎఫ్ లయన్ కట్ట శ్రీనివాసరెడ్డి సుమారు రూ.12వేల విలువగల గేటును మండలంలోని పులగంబండతండాపాఠశాలకు విరాళం ఇవ్వగా శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి.పాఠశాలకాంప్లెక్ ్స ప్రధానోపాధ్యాయు డు బట్టు మధులు మాట్లాడుతూ పాఠశాల గేటుకు సుమారు రూ.12 వేలు వెచ్చించి గేటును బహుకరించిన కట్ట శ్రీనివాసరెడ్డిని క్లబ్ తరపున అభినందించారు.లయన్స్‌క్లబ్ ఆధ ్వర ్యంలో సుమారు 15 పాఠశాలలకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శ్రీధర్,క్లబ్ కార్యదర్శి జి.రామస్వామి,జోన్ చైర్మన్ వై.సత ్యనారాయణరెడ్డి,క్లబ్ సభ్యులు జి.రంగారెడ్డి,వి.లక్ష్మారెడ్డి,ఎం.రవీందర్‌రెడ్డి,అంగన్‌వాడీ టీచర్ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు డబ్బులు ఇప్పించండని ఎమ్మెల్యేకు వినతి



తిరుమలగిరి 23 ప్రభాతవార్త

దళిత బంధులో అన్యాయం చేసిన వారిపై చర్యలు తీసుకోని మాకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని మండలంలోని బండ్లపల్లి గ్రామానికి చెందిన దళిత బంధు బాధితులు శనివారం ఎమ్మెల్యే మందుల సామెల్‌కు వినతిపత్రం అందజేశారు. బాధితులు ఎమ్మెల్యేకు వివరిస్తూ దళిత బంధు పథకంలో తమకు మంజూరైన డబ్బులు 9 లక్షల 90 వేలు మంజూరయ్యాయని ఏజెన్సీ నిర్వాహకులు జిఎస్టీ పేరిట డబ్బులు కాజేసి లబ్దిదారులకు 7 లక్షల 30 వేలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. తాము గొర్రెల యూనిట్‌కు దరఖాస్తు చేసుకున్నామని దానిని మార్చి కిరాణా షాపుతో ఏజెన్సీ దారుడే మార్చాడని చెప్పారు. మాకు రావాల్సిన మొత్తం డబ్బులు ఇప్పించి మమ్మల్ని మోసం చేసిన ఏజెన్సీ యజమానిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సామెల్ స్థానిక ఎంపిడిఓ ఉమేష్‌చారి, కమిషనర్ దండు శ్రీను దళిత బంధుపై పూర్తి సమాచారం సేకరించి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోక సరిత, కోక మదమ్మ, చెరుకు మరియమ్మ, రేణుక, నాగలక్ష్మి, మాధవి, ఏపూరి పద్మ, యాదమ్మ, మల్లమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు

తిరుమలగిరి 23 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌ను శనివారం కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘం జిల్లా నాయకులు కొమ్మిడి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తమకు ఎన్నో ఏళ్ల నుండి ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పి గత ప్రభుత్వం ఇప్పటివరకు ఇవ్వలేదని కొత్త ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఇప్పించాలని కోరారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి తహసీల్దార్ రమణరెడ్డి, కమిషనర్ దండు శ్రీనుతో మాట్లాడి స్థలాలు సేకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, వెంకటేశ్వర్లు, సుధీర్, భాస్కర్, గంగాధర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

తిరుమలగిరి 23 ప్రభాతవార్త



తిరుమలగిరి పట్టణంలో మూడు కొండలపై వెలసి ఉన్న శ్రీ గోదా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైకుంఠ ఏకాదశి పూజలు నిర్వహించారు. భక్తులు పవిత్రమైన రోజుల దేవాలయంకు వచ్చి స్వామిని దర్శించుకోని అర్చనలు చేసుకోని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ గొట్టిపర్తి వెంకటేశ్వర్‌రావు, అర్చకులు ముప్పిరాల రఘువర్ధన్, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

కొండమల్లేపల్లి 23 ప్రభాతవార్త



వైకుంఠ ఏకాదశి, గీతా జయంతి పర్వదినం సందర్భంగా శనివారం స్థానిక మల్లెలగట్టుపై గల వెంకటేశ్వర స్వామి, రామాలయం, వాసవీమాత ఆలయాల్లో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో గాయత్రిదేవి యజ్ఞాన్ని వైభవంగా చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు ఊరె జనార్ధన్, వింజమూరి సత్యనారాయణ, చంద్రమౌళి, కాలం ప్రతాప్‌రెడ్డి, కామిశెట్టి పాండరయ్య, రాచమళ్ల నర్సింహ, దాచేపల్లి వెంకటేశ్వర్లు, జగదీశ్వర్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్‌బో పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

కొండమల్లేపల్లి 23 ప్రభాతవార్త



కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులో గల రెయిన్ బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవం, క్రిస్మస్ మరియు వెజిటేబుల్ డే(కూరగాయల దినోత్సవం)ను నిర్వహించారు. మొదటగా జాతీయ రైతు దినోత్సవంను పురస్కరించుకోని విద్యార్థినీ విద్యార్థులు రైతుల యొక్క గొప్పతనాన్ని వారి యొక్క శ్రమను కళ్లకు కట్టినట్లుగా డ్రామా, నృత్యం, పాటలతో మరియు ఉపన్యాసాలతో రైతుల వస్త్రధారణతో అందరిని అలరించారు. అదేవిధంగా డిసెంబర్ 25న క్రిస్మస్‌ను పురస్కరించుకోని క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని విద్యార్థులకు తెలియజేశారు. వేజిటేబుల్ డే కు సంబంధించి విద్యార్థులు కూరగాయల యొక్క ప్రాముఖ్యతను అందులో ఉండే రకరకాల ప్రోటీన్లు, ఖనిజ లవణాల గురించి తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు రకరకాల కూరగాయల వస్త్ర ధారణతో అందరిని ఎంతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముక అని అటువంటి రైతు నేడు అనుభవిస్తున్న శ్రమను సమాజంలో వారికి ఏలాంటి గౌరవం ఉందో కరోనా సమయంలో దేశానికి వారు అందించిన సేవల గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. అంతేకాకుండా యేసుక్రీస్తు ఏవిధంగా లోకంలోకి వచ్చి సిలువ మరణం పొందాడో అందరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పర్వీన్ సుల్తానా, బాలయ్య, నాగమణి, యశ్వంత్, విజయలక్ష్మి, సంధ్య, ప్రత్యూష, ధనమ్మ, శైలజ, మాధవి, సువర్ణ, ఉమా మహేశ్వరి, శోభరాణి, ధనలక్ష్మి, నిరీక్షణ, నిఖిత, దీపిక, సరస్వతి, రాధిక, అశ్విత, సుజాత, సుష్మ, కళ్యాణి, శోభరాణి, కీర్తిచందన, స్వాతి, డ్యాన్స్ మాస్టర్ చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి పర్వదినం

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 23:



హాలియా మున్సిపాలిటీ, అనుముల మండలంలో ముక్కోటి ఏకాదశి ప్వదిన్నా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హాలియాలోని రామాలయం, శ్రీవెంకటేశ్వరస్వామి అలయం, సాయిమందిరంలో భక్తులు తెల్లవారుజాము నుంచే పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుమతిపురుషోత్తం, తేలపోలు శక్షిర్, సక్రునాయక్, శివకుమార్, గోవర్ధన రాఘువాచార్యులు, వెంకటాచార్యులు, మనోజ్‌పాండే భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

శాలిగౌరారం 23 ప్రభాతవార్త



ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శాలిగౌరారంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో దేవత మూర్తులను గరుడ వాహనంపై ప్రతిష్టించి గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు. మహిళ భజనతో స్వామి వారి ఊరేగింపు కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు శేషం నర్సింహాచార్యులు, శేషం జగన్‌మోహనచార్యులు, శ్రీమన్నారాయణ, మాలదరులు, ఎంపిటిసి జోగు సైదమ్మ-శ్రీనివాస్, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాస్-నాగమణి, గ్రామ పురోహితులు రామడుగు వెంకట్రామశర్మ, సింగిల్ విండో వైస్ చైర్మెన్ చామల మహేందర్‌రెడ్డి, నాయకులు చామల వెంకటరమణరెడ్డి, సురేందర్‌రెడ్డి, ధీకొండ నరేందర్, వాడపల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మతాలను ఆదరించే ప్రభుత్వం

తిరుమలగిరి 23 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్న ప్రజా ప్రభుత్వం అన్ని మతాలను ఆదరిస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్లో క్రిస్మస్ ప్రేమ విందు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాలను గౌరవిస్తూ పండుగలకు క్రైస్తవులకు ప్రేమపూర్వ కానుకగా దుస్తులను అందజేస్తున్నామని చెప్పారు. అన్ని మతాలు మానవత విలువలను గౌరవించాలని అన్నారు. పోరాటాల గడ్డ తుంగతుర్తిలో ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారని చెప్పారు. అనంతరం క్రైస్తవులకు వేయి మందికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ వీరబ్రహ్మం, ఎంపిపి స్నేహలత, తుంగతుర్తి, తిరుమలగిరి తహసీల్దార్లు యాదగిరిరెడ్డి, రమణరెడ్డి, ఎంపిడిఓ ఉమేష్‌చారి, ఎంపిఓ మారయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, పాస్టర్లు డానియల్, రామారావు, వివిధ మండలాల పాస్టర్లు, తహసీల్దార్లు, ఎంపిపిలు పాల్గొన్నారు.

## ఎఫ్‌సిఐ డైరెక్టర్‌గా తిరుమలగిరి వాసి వెంకటేశ్వర్ రాజు

తిరుమలగిరి 23 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ వెంకటేశ్వర రాజును ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌సిఐ) తెలంగాణ రాష్ట్రానికి డైరెక్టర్‌గా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. డైరెక్టర్‌గా రెండు సంవత్సరాల పాటు కొనసాగుతారు. డైరెక్టర్‌గా ఎంపిక పట్ల స్థానిక బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# విష్ణుమూర్తికి ప్రీతికరం ముక్కోటి ఏకాదశి

## ఘనంగా ఉత్తరద్వార దర్శన వేడుకలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

సూర్యుడు ఉత్తరాయణంలో మారే ముందు వచ్చే ఏకాదశి రోజున యోగనిద్రనుండి మేల్కొన్న శ్రీ మహావిష్ణువును దర్శించి ముక్కోటి దేవతలు ఆయనను పూజించే అత్యంత పవిత్రమైన రోజును ముక్కోటి ఏకాదశి గాను స్వామి వారిని ఉత్తర దిశనుండి దర్శిస్తే సర్వపాపాలు శమిస్తాయనే నమ్మకంతో ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటారు కావున వైకుంఠ ఏకాదశిగా పిలువబడే పర్వదినాన అన్ని వైష్ణవ ఆలయాలలో ఉత్తర ద్వార దర్శనాలను ఏర్పాటు చేస్తారు. అంతేకాకుండా ఈ రోజుననే గీత జ్ఞానం ద్వారా ఉత్తరాయణ కాలంలోనే యోగులు దేవుణ్ణి పొందడానికి ద్వారాలు తెరవబడుతున్నాయనే సందేశాన్ని ఇస్తుంది కావున ఈ రోజునుండి అయినా భగవంతుడు చేప్పే భగవద్గీత చదివి యోఇవి అయి కర్మను నాశనము చేసుకుని మోక్షం పొందమని ఈ ఏకాదశి మనకు తెలియజేస్తుంది. అంతటి పవిత్రమైన రోజును పురస్కరించుకుని మండలంలోని అన్ని వైష్ణవ ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనాలకు ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ఉత్తరద్వారం గుండా గరుడ వాహనంపై వేంచేసి ఉన్న స్వామి వారిని దర్శించుకున్నారు భక్తులు. భక్తులకు అన్ని వసతులను ఏర్పాటు చేశామని, ధనుర్మాసోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ బండారు శ్రీనివాసులు గీతలు



అన్నారు. శనివారం వేకువ ఝామునుండే బక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారని వారు తెలిపారు. దాతల సహకారంతో ప్రసాదాలను ఏర్పాటు చేశామని, ధనుర్మాసం సందర్భంగా నెల రోజుల పాటు ఉత్సవాలకు నిత్య పూలదాతలు యాద వెంకన్న సునితలకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ప్రతినిత్యం ఆలయ అవసరాలకు ముందుకు వస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. ధనుర్మాసోత్సవాలలో భాగంగా ప్రతిరోజు గోదాదేవి ఆరాధన, తిరుప్పావై పఠనం, విష్ణు సహస్రనామాల పారాయణం ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు. ఉత్సవాలలో భాగంగా జనవరి 12న కూడార్రై, 14న గోదా కళ్యాణం నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు ఆర్థిక హార్థిక సహాయ సహకారాలను అందించాలని , కళ్యాణోత్సవంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కారంపూడి నర్సింహ్మాచార్యులు, అర్చక బృందం, పట్టణ మండల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలకు దాతల కృషి అభినందనీయం

*కట్టంగూర్,డిసెంబర్ 23,ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని కట్టంగూర్ హైస్కూల్ జిహెచ్ఎం అంబటి అంజయ్య పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు రెండుమాసాల పాటు రాగిజావను అందించేందుకు ముందుకు వచ్చిన దాత మల్లంపాటి బాలరాజుప్రసాద్‌ను అభినందించారు. ఈసందర్భంగా జిహెచ్ఎం అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి నిరంతరం పరితపిస్తున్న పాఠశాల విద్యాకమిటీని, హెచ్ఎంను, స్టాఫ్‌ను అభినందించారు.



ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాయిని ఇందిరాదేవి, ఉపాధ్యాయులు శ్యామల రవికుమార్, స్వరూపారాణి, సిఆర్‌పి పోలగోని రవికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సర్వీసులను పునరుద్దరించాలి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి బస్‌డిపో నుండి గతంలో నడిపిన విధంగా అన్ని సర్వీసులను పునరుద్దరించి విద్యార్థులకు, మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య డిపో మేనేజర్‌ను కోరారు. శనివారం "వార్తా" దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన ప్రజానాయకులు శనివారం ఈ మేరకు డిపో మేనేజర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ బస్సులు లేకపోవడంతో మారుమూల పల్లెలనుండి వచ్చే విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నార్కట్‌పల్లి వయా బ్రాహ్మణ వెల్లెంల మీదుగా మునుగోడుకు గతంలో ఉన్న విధంగా బస్సును నడపాలని, అదే విధంగా నల్లగొండ వయా అప్పాజిపేట చిట్యాల మరో బస్సును నడపడంతో పాటు నార్కట్‌పల్లి నుండి నల్లగొండకు మరిన్ని బస్సు



సర్వీసులను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్టీసి సిబ్బంది ట్రాఫిక్ సూపర్‌వైజర్ ఎం.వి.చారి, కంట్రోలర్ శ్రీనివాస్, ఈపూరి దయాకర్, చిరుమర్తి భిక్షం, బొడిగె గిరిప్రసాద్, సోమనబోయిన మధు, బింగి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి గేదెను ఢీకొట్టిన కారు

## లబిదిబోమంటున్న రైతు

*డిండి, డిసెంబర్ 23,ప్రభాతవార్త*




జాతీయ రహదారిపై వెళ్తున్న కారు అదుపుతప్పి అటుగా వెళ్తున్న గేదెను ఢీకొట్టిన సంఘటన డిండి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికులు అందించిన వివరాల ప్రకారం శనివారం సాయంత్రం హైద్రాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై వెళ్తున్న ఎపి 09బివై 2594నెంబర్‌గల గల కారు అదుపుతప్పి అటుగా వస్తున్న వావిళ్ల అబ్బుదీన్ బర్రెను ఢీకొట్టింది. దీంతో బర్రె తీవ్రంగా గాయపడింది. దీంతో జాతీయరహదారిపై ట్రాఫిక్ స్తంభించిపోయింది. గేదె విలువ సుమా రు రూ.60వేల వరకు ఉంటుందని బాధితుడు లబోదిబో మంటున్నాడు. కాగా ఘటనస్థలానికి చేరుకుని పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు.

# రాశిక పెద్ద మల్లయ్య మృతి బాధాకరం

## -మర్రు పాండురంగారావు

*చింతపల్లి ప్రభాతవార్త:*

చింతపల్లి మండలం తీదేడు(వెంకటంపేట) గ్రామానికి చెందిన రాశిక పెద్ద మల్లయ్య ఇటీవల మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటు అని ముర్రు పాండు రంగారావు అన్నారు. శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి భార్య రాశిక లక్మమ్మకు తన వంతు సహాయంగా రూ.1000, 25 కిలోల బియ్యంను అందజేశారు. ఈ విధంగా గ్రామంలో ఎవ్వరు చనిపోయిన కూడా ఈ విధంగా ఆర్థిక సహాయం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, గునమోని శ్రీనివాస్, మర్రు మీనారావు, కాయితి శ్రీనివాస్ రెడ్డి, శివర్ల శంకర్, బుచ్చయ్య, సత్తయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# సత్యనారాయణకు ఆర్థిక సహాయం అందజేసిన అలుగుబెల్లి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



నెమ్మాని గ్రామానికి చెందిన కుర్రె సత్యనారాయణ ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధమవగా అతనికి వాటిల్లిన నష్టానికి స్పందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల మాజి జడ్పీటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి మరియు జిల్లా నాయకులు అలుగుబెల్లి వివేకానంద రెడ్డి వెంటనే స్పందించి వారిని కలిసి పరామర్శించి రూ.10000 ఆర్థిక సహాయం, మరియు నిత్యావసర సరుకులను అందించారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నెమ్మాని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి - ఎంపిపి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి మండలంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు బండ నరేందర్ రెడ్డిని కోరారు మండల ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి. శనివారం బండ నరేందర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సర్వసభ్యసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

# ఘనంగా క్రిస్‌మస్ వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 23:** హాలియా మున్సిపాలిటీలోని ట్రైం పాఠశాలలో క్రిస్‌మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులు శాంతక్లాజ్ వేషాలతో అటపాటలతో పలువురిని అలరించారు. అనంతరం క్రిస్‌మస్ కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, ప్రైమరీ ప్రిన్సిపాల్ శ్వేతరెడ్డి, ఉపాధ్యాయులు రమేష్‌రెడ్డి, రాజేష్, సమీరా, మల్లీశ్వరీ, లావణ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సీనియర్ నాయకుడు రామోజీ షణ్ముఖ మృతి

*నల్లగొండ అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:*



బిజెపి సీనియర్ నాయకులు రామోజు షణ్ముఖ శనివారం అనారోగ్య సమస్యలతో హైదరాబాద్‌లోని తన నివాసంలో మృతి చెందాడు. ఈయన మృతి పట్ల పలువురు బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు తీవ్ర సంతాపం తెలిపి నివాళులర్పించారు. మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రామోజీ షణ్ముఖ నల్లగొండ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించి ఏబివిపిలో అంచెలంచెలుగా ఎదిగి బిజెపి పార్టీలో చేరి పార్టీ పటిష్టతకు కృషిచేశారు. బజరంగ్‌దళ్ వంటి హిందూ సంస్థలో పనిచేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఎమెర్జెన్సీ రోజులలో జైలుకు వెళ్ళి జైలు శిక్ష కూడా అనుభవించి చరిత్ర అయినది. అలాగే నల్లగొండ బిజెపి పటిష్టత కోసం కృషి చేసిన షణ్ముక 2018 అసెంబ్లీ ఎన్నికలలో నల్లగొండ నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు. బిజెపి పార్టీలో ఆయనకు పార్టీ అధిష్టానం మంచి ప్రాధాన్యత ఇచ్చింది షణ్ముయ షణ్ముఖ అంత్యక్రియలకు నల్లగొండ పట్టణం నుండి పార్టీ శ్రేణులు తరలి వెళ్ళారు.

# యాదాద్రిలో వైభవోపేతంగా శ్రీస్వామి ఉత్తర ద్వార దర్శనం










## దర్శించుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ఉదయం 6 గంటల 42 నిమిషాలకు స్వామివారు ఉత్తర ద్వారం ద్వారా వేంచేసి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అధికారులు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుటుంబ సమేతంగా, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. స్థానికులు, భక్తులు స్వామివారిని దర్శనానికి అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు.














# మట్టపల్లికి పోటెత్తిన భక్తులు



## ఉత్తరద్వారం ద్వారా దర్శనం ఇస్తున్న స్వామివారు



**మఠంపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస ్కరించుకొని ప్రసిద్ధపుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. వైకు ంఠ ద్వారం ద్వారా స్వామిదర్శనం ఇస్తుండటంతో తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలనుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయా ్యరు. ఉదయం ఆలయం లో స్వామివారికి విశేష అర్చనలు, లక్ష ఆరెపత్రిపూజ తదితర కార్యక్రమాలను శాస్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి గరుడవాహన సేవ కార్య క్రమం కన్నులపండువగా జరిగింది. స్వామివారి దర్శనం అనంతరం భక్తులకు వివిధ కులాలకుచెందిన అన్నదాన సత్రాల్లో ఆయా అన్నదానసత్రాల నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. స్నానఘట్టాల వద్ద రూమ్ ఏర్పాట్లు ,కూ ్యలైన్లుఏరాట్లు, చలువపందిళ్ల ఏర్పాట్లు చేశారు. వివిధ సిమెంట్ పరిశ్రమల వారు అల్పాహారం, మజ్జిగ, మంచినీటి సౌకర ్యంఏర్పాటు చేశారు. ఆర్టీసివారు మిర్యాలగూడ, కోదాడ ప్రాంతాలనుండి బస్‌లు ఏర్పాటుచేశారు. ఆంధ్రాప్రాంతం నుండి దాచేపల్లి, పిడుగురాళ్ల బస్‌డిపోలద్వారా బస్‌సౌకర్యం ఏర్పాటు చేశారు. హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి, మఠంపల్లి ఎస్ఐ బాలకృష్ణ ఆధ్వర ్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



